

Notes

# విభాగం – 3

# పర్యావరణ అధ్యయనం (EVS)లో

# అంచనా, నివేదించడం, పునరనుసంధానం

**విభాగంలో పాఠాలు:**

**పాఠం 9** పర్యావరణ అధ్యయనం (EVS) లో అభ్యసనాన్ని అంచనా వేయడం

**పాఠం 10** పర్యావరణ అధ్యయనంలో అభ్యసనాన్ని అంచనా వేయడానికి ఉపకరణాలు, మెలకువలు

**పాఠం 11** అంచనా ఫలితాలను విద్యార్థుల అవగాహన పెంచడానికి ఉపయోగించడం

Notes

## విభాగం పరిచయం:

విభాగం – 3 **పర్యావరణ అధ్యయనంలో అంచనా, నివేదించడం, పునరనుసంధానం.**




**ఈ విభాగం చదివిన తర్వాత మీరు**

- అభ్యసన లక్ష్యాలను అంచనా తో కలిపి చూడడం.
- విద్యార్థుల అభ్యసనానికి సంబంధించిన వివిధ ప్రక్రియలను వివరించడం.
- అభ్యసనాన్ని అంచనావేయడానికి భిన్న ఉపకరణాలు, మెలకువలు వివరించండం.
- ముఖ్యమైన ఫలితాలను విద్యార్థుల అవగాహన మెరుగు పరచడానికి ఉపయోగించడం నేర్చుకుంటారు.

పర్యావరణ అధ్యయనంలో విద్యార్థులకు ఆసక్తి కలిగించే విధంగా బోధిస్తూ, అంచనా ప్రక్రియలు, నివేదించడం, అంచనా ఫలితాలు, పునరను సంధానానికి ప్రణాళిక వేసుకొనడం. ఈ విభాగంలో నేర్చుకుంటారు రూపొందించిన అభ్యసన ఉద్దేశాలు, ఆ ఉద్దేశాల సాధనకు

రూపొందించిన కార్యకలాపాలకు అంచనా ప్రక్రియలు సంబంధించి ఉంటాయి. ప్రయత్నం ఎంత విజయవంతమైందో అంచనా ప్రక్రియ తెలుపుతుంది. నివేదించే ప్రక్రియ విద్యార్థుల సామర్థ్యాన్ని బాగా అర్థం చేసుకోవడానికి ఉపాధ్యాయులకు తోడ్పడి, పరిహారాత్మక, బోధన ప్రణాళిక వేసుకోవడానికి సహకరిస్తుంది. ఈ విభాగంలో ఫలితాలకు సంబంధించిన ప్రాధాన్యం కల్పిస్తూ ప్రయత్నించడం జరిగింది.


Notes

Notes

# పాఠం 9 పర్యావరణ అధ్యయనం (EVS) లో అభ్యసనాన్ని అంచనా వేయడం

## పాఠ్యక్రమం


9.0 : పరిచయం

9.1 : అభ్యసనా లక్ష్యాలు

9.2 : పర్యావరణ అధ్యాయనానికి బోధన – అభ్యసన లక్ష్యాలకు ఎలాంటి సంబంధం ఉంది?

9.3 : విద్యార్థుల అభ్యసనాన్ని మన మెందుకు అంచనా వెయ్యాలి?

9.3.1 : అంచనాకు తగిన మార్గ దర్శకత్వం ఇవ్వడం, నిర్ధారణ

9.3.2 : అంచనా వల్ల బోధనను గురించి కూడ తెలుయజేస్తుంది

9.4 : నిరంతర మరియు సమగ్ర మూల్యాంకన

9.5 : అంచనా రకాలు: నియత మరియు అనియత

9.5.1 : అంచనా : రూపణ, సంకలనాత్మక

9.6 : అంచనా ఉత్తమంగా ఉండటానికి కారణమేది?

9.7 : అభ్యసన కేంద్రిత అంచనా

9.7.1 : స్వయం అంచనా, సమవయ స్కూల అంచనా

9.7.2 : సంచితం చేసిన కథనాల జీవిత రికార్డులు

9.7.3 : ప్రాజెక్టుల ద్వారా అంచనా

9.7.4 : పాల్గొనే విస్తృతి, స్వభావం మరియు పాల్గొనుటలో గుణాత్మకత

9.8 : సారాంశం

9.9 : మీ ప్రగతిని సమీక్షించుకోవడానికి నమూనా సమాధానాలు

9.10 : చదవ దగిన గ్రంధాలు, ఉపయుక్త గ్రంధాలు

9.11 : పాఠ్యాంతర అభ్యసనాలు


Notes

పాఠశాలలో విద్యార్థి అభ్యసన పర్యావరణంలో అంచనా వేయడం కీలకమైన భాగం. అంచనా వేయడం అనేది తల్లిదండ్రులు, బిడ్డ సంతోషానికి కారణం కావచ్చు లేదా వారిని నిస్పృహకు లోను చేయనూ వచ్చు. విద్యార్థుల ప్రగతిని ఉపాధ్యాయుడు క్రమం తప్పక పరిశీలించి, తర్వాత చేసే బోధన విషయంలో నిర్ణయం తీసుకొనడానికి అంచనా అవసరం ఉంది. అందువల్ల టీచర్ బాధ్యతాయుతమైన, సున్నితమైన విధానంలో అంచనా వేయడం ముఖ్యం. అంచనా గురించి కోర్సు 3, విభాగం 4లో మీరు నేర్చుకున్నారు. ఈ పాఠంలో పర్యావరణ అధ్యయన అభ్యసనంలో అంచనాకు సంబంధించి ఏమిటి, ఎందుకు, ఎలా అనేవి తెలుసుకుంటారు. పర్యావరణ అధ్యాయన అభ్యసన అంచనా దృక్పథంతో పాటుగా, పర్యావరణ అధ్యయన అభ్యసనాన్ని అంచనా వేసే ఉపకరణాలు, మెలకువల గురించి కూడ మీరు తెలుసుకుంటారు.

**9.1 అభ్యసన లక్ష్యాలు**

ఈ పాఠం చదివిన తర్వాత మీరు ఇవి చేయగలరు.

- పర్యావరణ అధ్యయన అభ్యసన అంచనా ఉద్దేశాన్ని చెప్పగలరు.
- పర్యావరణ అధ్యయనం (EVS) లో నిరంతర సమగ్ర మూల్యాంకన (CCE) ఉపయోగాన్ని వివరించ గలరు.
- వివిధ రకాల అంచనా రకాల ఉపయోగాన్ని వివరించి చెప్పగలరు – నియత, అనియత, మరియు రూపణ, సంకలనాత్మక అంచనాలు.
- కార్యసాధకమైన అంచనా పద్ధతుల లక్షణాల జాబితా తయారు చేయ గలరు.
- అంచనా కోసం అభ్యసన కేంద్రిత వివిధ పద్ధతుల ఆచరణ/ఉపయోగం చేయగలరు.

Notes

**9.2 పర్యావరణ అత్యాయన యొక్క – బోధనా లక్ష్యాలు - అభ్యసనకు, అంచనాకు ఎలాంటి సంబంధం ఉంది.**

పర్యావరణ అధ్యయనం (EVS) విద్యార్థికి, తన పరిసరాలకు మధ్య సన్నిహిత బంధాన్ని సృష్టించడం అనేలక్ష్యం కలిగి ఉంది. ఈ బంధాన్ని సృష్టించే విధంగా, తగిన రీతిలో పర్యావరణ అధ్యయనం అంచనా ఉండాలి.

ఒక విద్యాత్మక లక్ష్యానికి విద్యార్థి ప్రతి స్పందనలకు సంబంధించిన సమాచారాన్ని పోగుచేయడం, వ్యాఖ్యానిచడం, రికార్డు చేయడం, ఉపయోగించడం అనే ప్రక్రియను అంచనా వేయడం అనవచ్చు. విద్యాత్మక లేదా అభ్యసన అనుభవాలు కొన్ని విద్యార్మక లక్ష్యాలపై ఆధారపడి ఉంటాయి. ఉదాహరణకు, ఒక పిల్లవాడు ఆవరణలోని మొక్కలకు సంతోషంగా, క్రమం తప్పక నీరు పోస్తుంటే పర్యావరణ అధ్యయనం లలో నిర్దిష్ట లక్ష్యాలకు సంబధించి ఉపాధ్యాయుడు అభ్యసన అంచనా వేసుకోవచ్చు. (వైఖరులు, విలువలకు సంబంధించి).

**9.3 విద్యార్థుల యొక్క అభ్యసనాన్ని మన మెందుకు అంచనా వెయ్యాలి?**

అంచనా వేయడం వల్ల నెరవేరే కొన్ని ఉద్దేశాలు:

- పర్యావరణ అధ్యయనం (EVS) లక్ష్యాల సాధనలో ఏర్పడుతున్న లోటుపాట్లు గుర్తించుటకు.
- విద్యార్థులకు వారి ప్రగతి గురించి చెప్పి, మరింతగా నేర్చుకొనడాకి స్ఫూర్తినిస్తూ మార్గా దర్శకత్వం వహించుటకు
- విద్యార్థుల పరిమాణాత్మక మరియు గుణాత్మ ప్రగతిని అర్థం చేసుకొనుటకు.

**మీ ప్రగతిని పరీక్షించుకోండి - 1**

ఇంతకు ముందు పర్యావరణ అధ్యయనం లో మీరు ఆచరించిన అంచనా పద్ధతి, దృక్పధాన్ని గుర్తుచేసుకోండి. పైన చెప్పిన మూడు విషయాలు సాధించడానికి ఈ అంచనాను మీరెల ఉపయోగించారు? మీ సమాధానం కింద రాయండి.

### 9.3.1అంచనాకు తగిన మార్గదర్శకత్వం ఇవ్వడం నిర్ధారణ

బోధన – అభ్యసనల్లో వచ్చే సమస్యల ఏమిటో గుర్తించడానికి అంచనా తోడ్పడుతుంది. వీటిలో అపోహలు, సరిగా అర్ధం కాకపోవడం, అభ్యసన లోటుపాట్లు ఉండవచ్చు. అంచనాలో ఇదొక ఉద్దేశ్యం మాత్రమే. ఇక్కడితో పనిపూర్తికాదు. ఉత్తమ అంచనా ప్రక్రియ సమస్యను నిర్ధారించడంతో ఆగకుండా దానికి పరిష్కారం కూడా చెయ్యాలి. అంటే ఉపాధ్యాయులుగా సహాయకులుగా, సహభ్యాసకులుగా సమస్యను మీరు గుర్తిస్తే విద్యార్ధి మరింత ముందుకు వెళ్ళేగా విధంగా మార్గదర్శకత్వం వహించాలి. కచ్చితంగా సమస్యను నిర్ధారణ, ఉపాధ్యాయులకి అవసరమైన పునరనుసంధానం విషయంలో మార్గదర్శకత్వం అందుతుంది. అంచనాలో రెండో ప్రాధాన్యత కలిగిన అంశం మార్గదర్శకత్వం.

**మీ ప్రగతిని పరీక్షించుకోండి - 2**

మీ తరగతి కోసం 'కుటుంబం,స్నేహితులు' అనే అంశానికి సంబంధించి పర్యావరణ అధ్యయనం లక్ష్యాన్ని ఆలోచించండి. ఈ అంశాన్ని గురించి మీరు చేసిన ఏ దేని ఒక అంచనాను గుర్తుచేసుకోండి. అభ్యసనాలోటు పాట్లుగాని అపోహలు గాని మీరు గమనించారా? అంచనా వల్ల ఏర్పడిన అభిప్రాయాన్ని మీ బోధనకు మార్గదర్శకంగా ఎలా మలచు కొన్నారు?

### 9.3.2 అంచనా వల్ల బోధన గురించి కూడ తెలుస్తుంది.

అంచనా ద్వారా విద్యార్థుల అభ్యసనం గురించి మనకు తెలుస్తుంది. పర్యావరణ అధ్యయనం లక్ష్యాలలో ఏది సాంధించామో, ఎంతమేరకు సాధించామో మనకు తెలుస్తుంది. టీచర్ ఎలా బోధించారు అనేది కూడ అంచనా వల్ల తెలుస్తుంది. కింది బొమ్మను చూడండి. స్పందన తెలుసుకొనడం ద్వారా విద్యార్థుల పనితీరే కాకుండా, పర్యావరణ అధ్యయనం లక్ష్యాల గురించి, బోధన ద్వారా కలిగిన అభ్యసన అనుభవాలను గురించి మనం తెలుసుకోగలం.




## 9.4 నిరంతరం సమగ్ర మూల్యాంకన

అభ్యసనం నిరంతర ప్రక్రియ. అదేవిధంగా 'అభ్యసన అంచనా' కూడ నిరంతరం జరగాలి. నేర్చుకోవడంలో కలిగే కష్టాలు, లోటుపాట్లు కనుగొనడానికి అంచనా సాయపడుతుంది. వీటిని కనుగొన్న వెంటనే పరిష్కరిస్తే అభ్యసన వేగంగా కొనసాగుతుంది ఉంటుంది. తద్వారా అభ్యసనా ప్రక్రియ సమర్థవంతంగా కార్యసాధకంగా ఉంటుంది. ప్రతి విద్యార్థి

విషయంలో ఇలా జరిగేలా తరగతి గది అంచనాను వేగవంతం చెయ్యాలి. మంచి అంచనా ప్రక్రియ నిరంతరం కొనసాగాలి.

కొత్త ఉపాధ్యాయులు పర్యావరణ అధ్యయనం అభ్యసనాన్ని సైకిలు తొక్కినంత సులభం చేస్తారని భావిస్తాను. నిజంగానే అనుకుంటున్నాను. ఈ రోజు ఆసక్తి కరంగా ఉంటుంది.

కొత్త టీచర్ పర్యావరణ అధ్యయనం అభ్యసనాన్ని సైకిలు తొక్కినంత సులభం చేస్తారనే ఆశిస్తాను.




బొమ్మ: ఇద్దరు అమ్మాయిలు సైకిల్ తొక్కుతూ కొత్తగా వచ్చిన పరిసరాల అధ్యాయ ఉపాధ్యాయుని

కలవడానికి వెళ్ళు చున్నారు.

మొదటి విభాగంలో చెప్పిన విధంగా పర్యావరణ అధ్యయన విషయం సంశ్లిష్టమైనదని మీరు గమనించి ఉంటారు. అందువల్ల పర్యావరణ అధ్యయనం అభ్యసనానికి సంపూర్ణ దృక్పథం (Holistic approach) అవసరం. పర్యావరణ అధ్యయనం బోధన – అభ్యసనలో విశ్లేషణాత్మక నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచనా సామర్థ్యాలు పిల్లలలో పెంపొందించాలి. సానుకూల దృక్పథాన్ని, విలువల స్పష్టతను పెంపొందించే ప్రక్రియగా కూడ ఇది ఉండాలి. పిల్లవాడిని పర్యావరణ సహానుభూతి, స్పందన కలిగిన వ్యక్తిగా తీర్చి దిద్దడమే ఈ ప్రక్రియ ఉద్దేశం – సహజ, సామాజిక పర్యావరణాలు రెంటి విషయంలో పిల్లవాడి దృక్పథాన్ని ఈ ప్రక్రియ తగిన విధంగా రూపొందిస్తుంది.

అందువల్ల పర్యావరణ అధ్యయనం అభ్యసన అంచనా సమగ్రంగా ఉండడం అవసరం. అంచనాను స్వయంగాను, సహ విద్యార్థులు, టీచర్, తల్లిదండ్రులు లేకపోతే బడిలోమిగిలిన సిబ్బంది చేయవచ్చు. దీనివల్ల విద్యార్థి అభివృద్ధికి సంపూర్ణతా దృక్పథాన్ని సృష్టించడంలో ఇది సహాయపడుతుంది.

విద్యార్థులు పర్యావరణ అధ్యయనం లక్ష్యసాధనకు తల, చేయి, హృదయం అన్నిటినీ ఉపయోగించాలి. అంటే పంచేంద్రియాలను ఉపయోగించే విధంగా, తార్కికంగా ఆలోచించే విధంగా, సృజనాత్మక ఆలోచన ప్రేరేపించే విధంగా, తమ భావాలు వ్యక్తం చేసే విధంగా టీచర్ అవకాశాలు ఏర్పాటు చెయ్యాలి. దీనివల్ల అంచనా కూడ పంచేంద్రియాలు, తర్కబద్ధ ఆలోచన, ఊహాశక్తి, భావాలను ఆధారం చేసికొని జరగాలి.

టీచర్ మౌఖిక, రాతపూర్వక, ప్రదర్శన పద్ధతులను ఉపయోగించి విద్యార్థి అభ్యసన అంచనా వేయవచ్చు. కొన్నిసార్లు ఒక్కో విద్యార్థిని విడిగా అంచనా వెయ్యాలి. మరికొన్ని సార్లు బృందాలనుగాని, మొత్తం తరగతిని కలిపి గాని అంచనా వెయ్యాలి. మౌఖిక, రాతపూర్వక, ప్రదర్శనల్లో ఏ ఒక్క అంచనా పద్ధతికి అతిగా ప్రాముఖ్య మివ్వరాదు. ఇటువంటి భిన్నత్వం,



Notes

సమతౌల్యం కలిగిన అంచనా సమగ్ర అంచనాకు వీలు కల్పిస్తుంది. 'ఆహారం' అనే అంశానికి సంబంధించిన ఉదాహరణగా తీసుకుందాం. సమగ్ర అంచనా కింది విధంగా ఉండాలి.

**1.** జంతువులు తినే ఆహారాన్ని గురించి సమూహచర్చ.

**2.** ఆహార పదార్థం, దాని రుచిని కలిపి చెప్పడం.

**3.** వాసనను బట్టి ఆహార పదార్థాలను గుర్తించడం.

**4.** స్పర్శ చేత పండ్లు, కూరగాయలను గుర్తించడం.

**5.** వివిధ ఆహారపదార్థాలు తినేటపుడు వచ్చే శబ్దాలను గుర్తించడం, అంటే మెత్తనివి, గట్టివి.

**6.** కంటికి ఇంపుగా కనిపించేలా ఆహారపదార్థాలను పళ్ళెంలో అమర్చడం.

**7.** పాలు తోడుపెట్టి పెరుగు తయారు చేయడంలో ఉపయోగించే భిన్న పద్ధతులు ప్రయత్నించి చూడడం.

**8.** మీ లంచ్ బాక్స్ లో మీకిష్టమైన ఆహార పదార్థం ఏదో చప్పండి.

**9.** మీ స్నేహితులకు,కుటుంబ సభ్యులకు ఇష్టమైన ఆహార పదార్థాలేమిటో చెప్పండి.

బాలలకు ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యా హక్కు చట్టం (RTE), 2009 ప్రకారం సి సి ఇ(CCE) అంటే: పిల్లలను సంవత్సరమంతా పరిశీలిస్తూ మూల్యాంకన చేసి ఏడాది చివరలో పరీక్ష పెట్టడం. ప్రతి విద్యార్థికి విజయాన్ని పొందే అనుభవాన్ని, అభ్యసనంలో ఉన్న ఆనందాన్ని పొందే అవకాశం కల్పించాలి. పిల్లల్లో ఉన్న రకరకాల ప్రతిభాలను గుర్తించండి. అదే విధంగా నేర్చుకోవడంలో వెనుకబడినపుడు అనియుతమైన వివిధ రకాల అంచనాలు ద్వారా అతడు/ఆమెకి అభ్యసనంలో సహకరించండి.

(సి సి ఇ విభాగంలోని కోర్సు 3, పాఠాలు 13 & 16 సంప్రదించండి)

సి సి ఇ ని ఆచరణలో పెట్టడానికి, మంచి అంచనా ఎలాంటిదో ఉపాధ్యాయుడు తెలుసుకుని ఉండడం అవసరం.

## 9.5 అంచనా రకాలు: నియత, అనియత

కింది ఉదాహరణలు గమనిచండి.

- ఒక పక్షి ప్రవర్తనను గురించి విద్యార్థిరాసిన ప్రతిస్పందనను టీచర్ దిద్దుతున్నారు.
- అదే టీచర్ ఇద్దరు విద్యార్థుల సంభాషనను వింటున్నారు. వారిలో ఒకరు తన మావయ్య పొలంలో తాను చూసిన పక్షి గురించి చెబుతున్నాడు.

పై రెండు ఉదాహరణల ద్వారా అంచనాకోసం టీచర్ భిన్న పద్ధతులను అవలబిస్తున్నారని – నియత, అనియత – తెలుస్తుంది. ముందుగా అనుకోని ప్రణాళిక ప్రకారం జరిపే మౌఖిక, లిఖిత అంచనాలు నియత రకానికి చెందినవి. నియత అంచనాలలో విద్యార్థులకు ముందుగానే చెబుతాం. అనియత అంచనాలో సహజమైన, అనియత వాతావరణంలో విద్యార్థులను అంచనా వేయడం జరుగుతుంది. వారికి అంచనా ఏమీ చెప్పరు. విద్యార్థులకు తరగతిలో, క్రీడా మైదానంలో సందర్శనలో పిల్లలను పరిశీలిస్తారు. పిల్లల ప్రవర్తనను గమనించి గుర్తించవలసిన వాటిని రికార్డు చేయడం వంటివి అనియత అంచనా కిందకి వస్తాయి.

నియత, అనియత అంచనాలు రెండూ కూడ విద్యార్థి ప్రగతిని తెలుసుకోవడంలో టీచర్ కు ఉపయోగపడతాయి. అంచనా ఏరకానికి చెందినది అనే దానితో నిమిత్తం లేకుండా పర్యావరణ అధ్యయనం లక్ష్యాలు తెలుసుకుని, అంచనా ప్రక్రియలోని విలువలను టీచర్ పాటించండం ముఖ్యం.

Notes

## 9.5.1 అంచనా: రూపణ, సంకలనాత్మక

'ప్రాణులన్నిటి మధ్య ఉండే సంబంధాన్ని గుర్తించడం' అనే పర్యావరణ అధ్యయనం లక్ష్యం దృష్ట్యా రెండు నమూనా అంచనాలు చూడండి. వివిధ ప్రాణుల పట్ల ఎలా ప్రవర్తించాలో కూడ ఇది తెలుపుతుంది.

**I.** టీచర్ విద్యార్థులకు బయటి సందర్శనకు తీసుకొని వెళ్ళారు. దానికి ఒక వారం రోజులు ముందు తరగతిలో ఒక విద్యార్థి తేనెటీగను చంపడం ఆమె చూశారు. ఆమె అతడిని ఎందుకలా చేశావని అడిగితే, తనకు తేనెటీగలంటే భయమని చెప్పాడు. అప్పుడామే పరాగ పంపర్కానికి అవి ఎలా ఉపయోగపడతాయో అతడికి వివరించి చెప్పారు. అంతేకాక తరగతిలో ఒక నాటకం వేయించి, ప్రాణులన్నిటికీ మనాలాగే జీవించే హక్కు ఉందని తెలియజెప్పారు.

సమయానికి తగిన అంచనా వేయడం వలన, టీచర్ కు ఆ విద్యార్థి విషయంలో మంచి ఫీడ్ బ్యాక్ లబించింది. అంతేకాక ఆ విద్యార్ధికి నేర్చుకొనడానికి అవకాశం కలిగింది.ఇది రూపణ అంచనాకు ఉదాహరణ.

అభ్యసనంలో కలిగిన అడ్డంకిని తొలగించడానికి టీచర్ తక్షణమే సహాయ చర్య చేపట్టారు. రూపణ అంచనా వలన టెచర్ లోపాన్ని గుర్తించిన వెంటనే సవరణ చర్యా చేపట్టి దాన్ని సరిదిద్ద గలిగారు.

**II.** పర్యావరణ అధ్యయనం తరగతిలో అధ్యాయం చివరి పరీక్షకు సంబంధించ ఉదంతమిడి. మనుషులు, మొక్కలు, కీటకాలు, జంతువుల మధ్య ఉండే సంబంధాన్ని రాతపూర్వకంగా వివరించాలని టీచర్ అడిగారు. దీనితో పాటుగా సమూహ చర్చలు కూడ నిర్వచించారు. అందువల్ల సంకలనాత్మక అంచనాకు ఇవి ఉపయోగపడ్డాయి.

'మన కుటుంబం, మరియు స్నేహితులు' అనే పర్యావరణ అధ్యయనం లక్ష్యం బోధనానంతరం చేపట్టిన ఈ విద్యార్థుల సామర్ధ్య అంచనా వలన, ముఖ్యమైన పర్యావరణ అధ్యయనం భావనను అవగాహన పరచుకోలేని విద్యార్థులెందరో, వారి పేర్లేమిటో టీచర్ కు తెలిశాయి. ఈ సంకలనాత్మక అంచనా వల్ల విద్యార్థులకు తెలియని, అవగాహనకు రాని అంశాలేవో తెలుసుకొనడానికి టీచర్ కు అవకాశం ఉభించింది. నలబై మంది విద్యార్థులలో మనుషులకు, మిగిలిన ప్రాణులకు ఉన్న సంబంధాన్ని 14 మంది అర్ధం చేసుకోలేదని,

మిగిలిన వారు అర్థం చేసుకున్నారని టీచర్ గ్రహించగలగారు అప్పుడామే విద్యార్థుల కోసం ప్రకృతి ప్రేమికుడు ఒకరితో ఉపన్యాసం ఇప్పించారు.

**మీ ప్రగతిని పరీక్షించుకోండి – 3**

పైన చెప్పిన విషయం గురించి విద్యార్థుల అభ్యసనం ఎలా ఉండేది? ఒకవేళ (ఎ) టీచర్ సంకలనాత్మక అంచనా వేసి ఉండకపోతే? (బి) విద్యార్థుల అవగాన, దానిలోని లోపాలను గుర్తించి విశ్లేషించి ఉండకపోతే? సరిదిద్దే చర్య వెంటనే చేపట్టక పోయినా, అసలు చేపట్టక పోయినా దాని ప్రభావం ఎలా ఉండేది.

రూపణ, సంకలనాత్మక అంచనాలు రెండూ కూడ విద్యార్థుల ప్రగతిని అంచనా వేయడంలో ప్రముఖపాత్ర నిర్వహిస్తాయి. తరగతి అభ్యసనానికి వీలు కల్పిస్తాయి.

____________________________________________________________________________

____________________________________________________________________________

____________________________________________________________________________

____________________________________________________________________________

## 9.6 అంచనా ఉత్తమంగా ఉండడానికి కారణమేది?

అంచనా ప్రక్రియ ఉత్తమంగా ఉందని ఎప్పుడు అంటాం?

అంచనా పరిగణించ దగినదిగా, విశ్వసనీయంగా, న్యాయంగా సరళంగా ఉండే అంచనా ఉత్తమంగా, సమర్ధవంతంగా ఉందని అనగలం. ఉత్తమ అంచనాకు ఉండే నాలుగు ముఖ్య లక్షణాలు.

- పర్యావరణ అధ్యయనం లక్ష్యాలకు, అభ్యసన అనుభవాలకు సంబంధించి ఉండే అంచనా పరిగణించదగింది. దీనిలో అత్యవసర నైపుణ్యాలు, జ్ఞానం, సామర్ధ్యంలోని పలుకోణాలు, మరీ ముఖ్యంగా విలువలు ఉంటాయి.

- వివిధ సందర్భాలలో పలుమంది టీచర్లు చేసినా విశ్వసనీయ అంచనా స్థిరమైన ఫలితాలు వస్తాయి. జతచేయండి. వంటి వస్తుగత అంచనా వ్యాసరచన వంటి వ్యక్తిగత అంచనా కన్న మరింత విశ్వసనీయమైనది.
- న్యాయమైన అంచనా వల్ల ప్రతి విద్యార్థిని అంచనా వేయడంలో వారి వ్యక్తిత్వం, ఇష్టాలు తెలుసుకొనే వీలుంటుంది.
- బోధన అభ్యసన సందర్భాలకు తగిన అంచనా వేయడానికి సరళమైన అంచనా ఉపకరణాలు, ప్రక్రియలు తోడ్పడతాయి.

ఉత్తమ అంచనా ప్రక్రియ అభ్యసనాన్ని విమర్శనాత్మకంగా చూడాలి కాని విద్యార్థిని కాదు. బోధన-అభ్యసన ప్రక్రియలపై కూడ దృష్టి పెట్టాలికాని ఫలితం మీద మాత్రమే కాదు. అందువల్ల ఉత్తమ అంచనా ప్రక్రియ అభ్యసన కేంద్రితంగా ఉండాలి.

## 9.7 అభ్యసన కేంద్రిత అంచనా

ఇప్పటి వరకు వివిధ మార్గాలలో అంచనా 'అభ్యసన కేంద్రితం' గా ఉండాలని మనం చప్పాం. అంటే అభ్యసనం మీద దృష్టి పెట్టి టీచర్ అంచనా వెయ్యాలి. దీనికోసం టీచర్ పలు పద్ధతుల్లో అంచనా వెయ్యవచ్చు. మౌఖిక, లిఖిత, ప్రదర్శన పద్ధతుల గురించి మీకు ఇది వరకే తెలుసు. అంచనాలో ఉపయోగించ గల మరికొన్ని పద్ధతులు.

- స్వీయ అంచనా
- సమవయస్కుల అంచనా
- సంచితం చేసిన జీవిత కథనాల కథనాల రికార్డులు
- ప్రాజెక్టుల ద్వారా అంచనా
- పాల్గొనుటలో గుణాత్మకత

### 9.7.1 స్వీయ అంచనా, సమవయస్కుల అంచనా

విద్యార్థి ఏం నేర్చుకున్నాడో అంచనా వేయడానికి వివిధ పద్ధతులున్నాయి. ఎప్పుడైనా ఒకే వారి విద్యార్థి, అతని సహవిద్యార్థులు అభ్యసనాన్ని అంచనా వెయ్యాల్సిన అవసరం ఉంది. అభ్యసన ప్రక్రియలో టీచర్ దీనిని ముఖ్యమైన భాగంగా చెయ్యాలి. తరగతిలో

Notes

బోధన చేస్తూ, మాథ్యూ మాస్టారు ప్రతి ఒక్క విద్యార్థిలో వాళ్ళ స్వయంగా చూసి, గమనించిన జంతువు గురించి గాని, పక్షి గురించి గాని చప్పమన్నారు. తర్వాత వారు చెప్పిన దానిలో రెండు మంచి విషయాలను, ఇంకా కొంచెం మెరుగు పరచవలసిన ఒక విషయాన్ని చెప్పమన్నారు. ఇది స్వయం అంచనాలో ఒక రకం. వివిధ విషయాలకు సంబంధించి నెలరోజులపాటు స్వయం అంచనా కొనసాగించారు. తర్వాత బాగాచెప్ప లేని అంశాలలో క్రమంగా మెరుగయ్యారని ఆ విషయాన్ని గమనించమని విద్యార్థులకు చెప్పారు. ఈ పద్ధతిని మీరూ తరగతిలో ప్రయత్నిస్తారా? ఈ రకమైన స్విీయ అంచనా వల్ల ప్రయోజనాలేంటి?

విద్యార్థి తన తోటి విద్యార్థి వేసిన పాఠశాల ఆవరణ బొమ్మను మెచ్చుకుంటే, ఇది తోటివారి అంచనా అవుతుంది. తన ప్రక్కన కూర్చున్న విద్యార్థికి ఉన్న ప్రత్యేక నైపుణ్యాన్ని ప్రశంసించమని టీచర్ ప్రతి విద్యార్థిని అడిగి, దానిని తోటివారి అంచనాగా రికార్డు చెయ్యవచ్చు. స్వయం అంచనాలో వివిధ పద్ధతులు, తోటివారి అంచనాలను సమగ్ర అంచనా ప్రక్రియకు విలువను చేకూరుస్తాయి. తనను తాను, సహవిద్యార్థులు ప్రశంసిస్తే, విద్యార్థికి తనమీద తనకు విశ్వాసం పెరుగుతుంది. ఆత్మగౌరవం పెరుగుతుంది. సహకార అభ్యసనంలో ఇతరుల ప్రవర్తనలో సానుకూలమైన సామాజిక అంశాలు – ఇతరులకు సహాయం చెయ్యడం, ప్రోత్సహించడం వంటివి ఏస్థాయిలో ఉన్నాయో చెప్పమని సమూహ సభ్యులని అడగాలి. అయితే స్వయం లేదా సమవయస్కుల  అంచనాలో అతి ప్రశంస, అతి విమర్శ ఉండకూడదు టీచరు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి.

**<u>సాంఘిక ప్రవృత్తి</u>** (సోషియో మెట్రీ)

జాకబ్  మెరెనో (1887 – 1974) దీనిని వృద్ధి చేశారు. దీని ఉద్దేశం సమూహ కార్యక్రమాల్లో సమర్థతను, తృప్తిని కల్పించి పాల్గొనే వారి మధ్య పరస్పరం మెరుగైన సాన్నిహిత్యాన్ని, సంబంధాలలో మరింత కచ్చితత్వాన్ని తేవడానికి ఇడి తోడ్పడుతుంది.

తాము పనిచేసే సమూహాలలోని పిల్లలు వ్యక్తుల సమూహాల కన్న ఎక్కువ అని టీచర్లకు తెలుసు. సమూహాలకు రూపం, నిర్మాణం ఉంటాయని వారికి తెలుసు: ఉప సమూహాలు, గుంపులు, నిర్దిష్ట స్నేహాలు. కొందరు పిల్లల్ని సమూహం బాగా ఇష్టపడుతుంది. కొంత మందిని సమూహం అసలు ఇష్టపడదు. ఒక్కసారి తిరస్కరిస్తుంది. అయితే టీచర్లు

ఉపయోగించే సమూహ నిర్వహణ నైపుణ్యాలకు, అభ్యసన సంస్థలకు పరిస్థితులకు సమూహం ఎలా ప్రతిస్పందిస్తుందో, స్నేహం తిరస్కరణ ఎటువంటి ముఖ్య పాత్ర వహిస్తాయో ఆలోచించడం ముఖ్యం.

సమవయస్కుల అంచనాకు సామాజిక ప్రవృత్తి ముఖ్యమైన సాధనం. తరగతిలోని సమూహాల్లో అందరూ మెచ్చే, ఎవరూ మెచ్చని పిల్లల గురించి టీచరు తెలుసుకోవడానికి ఇది సాయపడుతుంది. కింద ఇచ్చిన చిత్రం ద్వారా సామాజిక ప్రవృత్తి నైపుణ్యాలు విద్యార్థులు తరగతిలో ఎలా ఉంటున్నారో అర్థం చేసుకోవడానికి సహాయపడతాయి.

## 9.7.2 సంచితం చేసిన జీవిత కథనాలు రికార్డులు

తరుచుగా మనోరమ టీచర్ అంచనాలకు సంచితం చేసిన జీవిత కథనాల రికార్డులను ఉపయోగిస్తారు. ఆమె నిరంతరం తన డైరీని, పెన్ పట్టుకొని ముఖ్యమైన, కుతూహలం కలిగించే విద్యార్థుల ప్రవర్తనకు సంబంధించిన అంశాలను రాసుకుంటారు. ఒక రోజు తరగతిలో బిట్టు అనే విద్యార్థి రింకూ అనే పిల్లవాడికి రంగు చాక్ పీసులు ఇవ్వడం చూశారు. రింకు తల్లి దండ్రులు వాటిని కొనివ్వలేరు. విద్యార్థులను బేకరీకి తీసుకొని వెళ్ళినపుడు బిస్కట్లు ఎలా ఉండాలని ఫాతిమా ఆసక్తిగా అడగడం చూశారు. ఆ రెండు సంఘటనలను క్లుప్తంగా డైరీలో రాశారామె. ఒక రోజు ఇంటికి వెళుతుండగా సీత పాముని చూసింది. అయినా కంగారు పడకుండా సమూహాన్ని భద్రంగా దూరంగా తీసుకెళ్ళింది. సీతలోని ధైర్యం, నాయకత్వ లక్షణాలను మనోరమ టీచర్ డైరీలో రాసుకున్నారు. బాబీకి కుక్కలంటే భయం. తరచుగా మిగిలిన పిల్లలు అతన్ని ఈ విషయంలో ఏడిపించేవారు. బాబీ మిగిలిన పిల్లల్ని కొట్టడం చూసిన మనోరమ టీచర్ కారణ మేమిటని ఒక సారి పెంపుడు కుక్కను బడికి తీసుకొచ్చేవారు. అలా క్రమంగా బాబీకి కుక్కలంటే భయం పోగొట్టారు. బాబీలో వచ్చిన ఈ మార్పుని చూసి ఆమె ప్రగతి పుస్తకంలో రికార్డు చేశారు.

Notes

**మీ ప్రగతిని పరీక్షించుకోండి – 4**

- ఇటువంటి ఉదంతాలను మనోరమ ఎందుకు రాసుకొన్నారు? మీరామె స్థానంలో ఉండే, ఈ రికార్ధులను మీరెలా ఉపయోగిస్తారు?

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

బిన్న సందర్భాలలో విభిన్నమైన ఉదంతాలను టీచర్ నోట్ చేశారు. ప్రతి విద్యార్థి గురించి ఇలా చేసిన పరిశీలనలతో టీచర్ డైరీ నిండుతుంది. ఏడాది చివర ప్రతి విద్యార్థికి సంబధించిన సంచిత జీవిత కథనాల రికార్డు తయారవుతుంది.

## 9.7.3 ప్రొజెక్టుల ద్వారా అంచనా

పర్యావరణ అధ్యయనం బోధన అధ్యయనాల్లో ప్రాజెక్టులు ఒకభాగం. ప్రాజెక్టుల ద్వారా పిల్లలు అధ్యయనంలోని రెండు కోణాలను అంచనా వేయవచ్చు. ఒకటి పర్యావరణ అధ్యయనం విషయాన్ని వారు అధ్యయనం చేయడం, రెండోది పర్యావరణ అధ్యయనం సాధారణ లక్ష్యాలైన సామాజిక పైపుణ్యాలు, విలువలు తెలుసుకొనడం. పిల్లలు స్థానిక చెరువు, పచ్చికలు, పక్షుల గురించి సమూహ సర్వే చేసినపుడు, విషయం గురించే కాకుండా వివిధ విషయాలను అంటే ఇతర నైపుణ్యాలను కూడ టీచర్ తెలుసుకోగలరు. అవి:

- స్థానిక కమ్యూనిటీలతో కార్యసాధకంగా మాట్లాడ గలిగే సామర్థ్యం.
- ప్రాజెక్టు రిపోర్టుకు సమర్పించే నైపుణ్యం.
- పాల్గొనే విధానంలో గుణాత్మకత – విద్యార్థులను ఇలా ప్రశ్నించ వచ్చు **(i)** ఒకరి కొకరు తరచుగా సహాయం చేసుకున్న సమూహంలోని సభ్యుల పేర్లు **(ii)** మీ సమూహంలో స్నేహితుల పేర్లు **(iii)** సమూహంతో కలిసి పనిచేస్తూ అభిప్రాయాల్లో భేదాలను పరిష్కరించు కోగలిగారా? **(iv)** వనరులను అందరూ పంచు కున్నారా?

Notes

- నిజ జీవిత పరిస్థితులలో ప్రక్రియలు, సంబంధాలు విశ్లేషించుకుని ఆలోచించగలిగే సామర్థ్యం.

## 9.7.4 పాల్గొనుటలో గుణాత్మకత, స్వభావం

స్కూల్ ప్లాంట్ లో అభ్యసన పక్రియలో భాగంగా విద్యార్థులకు పలురకాల పరిస్థితులు, వాటిలో సహ విధ్యార్థులతో, టీచర్ తో మాట్లాడ వలసిన అవసరం ఏర్పడుతుంది. విద్యార్థులు వారు పాల్గొనే దానిని బట్టి రకరకాలుగా ఉంటారు. కొందరు చాలా చురుగ్గా ఉంటారు. అంతేకాక తమ దృక్పథాన్ని బట్టి ప్రశ్నలు చేస్తూ జ్ఞానం సంపాదిస్తారు. మీరు నేర్చుకునే జ్ఞానాన్ని టీచర్ ఉన్నారా లేరా అనేదాన్ని బట్టి అంచనా వేయాల్సిన అవసరం లేదు. వారు పాల్గొనే సందర్భాలు కూడ స్వయం నియంత్రితమై, స్వయం అంచనాకు సహకరిస్తాయి. ఇవి టీచర్ కు మంచి ఫీడ్ బ్యాక్ గా కూడ పనికి వస్తాయి.

రెండోరకం విద్యార్థులు చాలా వరకు టీచర్ అభిప్రాయాన్ని విధేయంగా అంగీకరిస్తారు. ఏం చెప్పినా ప్రశ్నించకుండా అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు. ఫలితంగా ఫీడ్ బ్యాక్ పరిధి సంకుచితమై పోతుంది. దీనివల్ల వారు టీచర్ మీద ఆధారపడి ఉంటూ, అంత సమర్థంగా ఉండరు. దీనివల్ల అభ్యసన కేంద్రిత అంచనా పరిధి తగ్గుతుంది. మూడో రకం విద్యార్థులకు అభ్యసన ప్రక్రియలో శ్రద్ధ ఉండదు. తప్పనిసరి కాబట్టి వారు తరగతిలో ఉంటారు. నేర్చుకొనడంపై వారికి ఆసక్తి ఉండదు. అవకాశం దొరికతే పారిపోవాలని చూస్తారు. టీచర్ తరగతిలో ఉంటేనే వారు తరగతిలో ఉంటారు. ఆసక్తి కొరవడి ఏమీ నేర్చుకోరు. పాల్గొనేటపుడు శ్రద్ధ ఉండదు కనుక అభ్యసన కేంద్రిత అంచనాలో టీచర్ కచ్చితంగా నిర్దిష్ట పరిస్థితులు కల్పించి విద్యార్థి పాల్గొనేలా మంచి కార్యక్రమాలు రూపొందించి అభ్యసన కేంద్రిత అంచనాకు తోడ్పడాలి.

## 9.8 సారాంశం

నియత బోధన అభ్యసన ప్రక్రియలో అంచనాది కీలక భాగం. ఉత్తమ అంచనా అంటే అభ్యసన అంచనా మరియు అభ్యసన ప్రక్రియలలో లోటుపాట్లు సరిదిద్దుతూ విద్యార్థులకు సహాయంగా ఉండడం. అంచనా సమర్థంగా ఉండాలంటే నిరంతరంగా, సమగ్రంగా, విశ్వసనీయంగా, పరిగణించదగిందిగా న్యాయంగా సరళంగా ఉండాలి. అంచనా ప్రక్రియలో

తరగతిలో సానుకూల దృక్పథాన్ని ఉపకరణంగా వాడితే అభ్యసనం అర్థవంతంగా ఉంటుంది. అంచనా ప్రక్రియకు పలురకాల అభ్యసన కేంద్రిత దృక్పథాలు సహాయకారులుగా ఉంటాయి. ఈ పాఠంలోని తర్వాతి భాగాల్లో అంచనా ఉపకరణాలు, పైపుణ్యాలను నేర్చుకుంటారు.



Notes

## 9.9 మీ ప్రగతిని పరీక్షించుకోవడానికి నమూనా సమాధానాలు

మీ ప్రగతిని పరీక్షించుకోండి -1

మీ అనుభవాన్ని బట్టి సమాధానాలు వ్యక్తి గతంగా రాయండి.

మీ ప్రగతిని పరీక్షించుకోండి – 2

సృష్టించిన సందర్భానికి అనుగుణంగా మీ స్వంత అనుభవాన్ని బట్టి సమాధానం రాయండి.

మీ ప్రగతిని పరీక్షించుకోండి – 3

పరిస్థితికి తగిన సమాధానం రాయండి.

మీ ప్రగతిని పరీక్షించుకోండి – 4

పరిస్థితికి తగినట్లుగా మీ నిపుణమైన అభిప్రాయాన్ని రాయండి.

## 9.10 చదవదగిన గ్రంథాలు, ఉపయుక్త గ్రంథాలు


- http://fcit.usf.edu/assessment/basic/basicc.html
- http://www.learningandteaching.info/teaching/assessment.htm
- learnline.cdu.edu.au/t4l/teachinglearning/**assessment**vet.html
- www.cal.org/flad/tutorial/**reliability**/3and**valid**ity.html )


## 9.11 పాఠ్యాంతర అభ్యసనాలు

**1.** గత ఏడాది మీ విద్యార్థులతో మీరు చేసిన వివిధ అంచనాలను పునః సమీక్షించండి. మీరు ఉపయోగించిన అంచనా రకాలను ప్రధానంగా చెప్పండి. వాటి సమర్థతను పరీక్షించే విధంగా విమర్శనాత్మకంగా చూడండి.

**2.** సమూహంతో పనిచేసే సందర్భంలో విద్యార్థి అభ్యసనాన్ని అంచనా వేసిన అనుభవాలను ఇతరులతో పంచుకోండి. మీరు దీని కోసం ఏ కీలక ప్రమాణాన్ని ఉపయోగించారు.

# పాఠం 10 : ఇవిఎస్ లో అభ్యసన అంచనా ఉపకరణాలు నైపుణ్యాలు

Notes

| | | | |
|---|---|---|---|
| 10. 0 | | | : పరిచయం |
| 10. 1 | | | : అభ్యసన లక్ష్యాలు |
| 10. 2 | | | : అంచనా ఉపకరణమంటే ఏమిటి ? |
| | 10. 2. 1 | | : అంచనా ఉపకరణాలను తయారుచెయ్యడం, ఎంపిక చేయడం. |
| | 10. 2. 2 | | : అంచనా ఉపకరణాలు, గుర్తుంచుకోవలసిన అంశాలు |
| 10. 3 | | | : అంచనా నైపుణ్యాలు |
| | 10. 3. 1 | | : మౌఖిక నైపుణ్యాలు |
| | 10.3. 2 | | : లిఖిత నైపుణ్యాలు |
| | | 10. 3. 2. 1 | : వ్యాస పరీక్షలు |
| | | 10. 3. 2. 2 | : సంక్షిప్త సమాధాన పరీక్షలు |
| | 10. 3. 3 | | : పనితీరు ప్రదర్శనా పరీక్షలు |
| | 10. 3. 4 | | : ఇవిఎస్ లో అనుకృత సమాధానాల సవరణ (వ్యాస పరీక్షలో మరో రకం) |
| | 10. 3. 5 | | : పరిశీలనా నైపుణ్యం |
| | 10. 3. 6 | | : ఇవిఎస్ అంచనాలకు అదనపు ఆలోచనలు |
| 10. 4 | | | : ఇవిఎస్ లోని వివిధ అభ్యసన లక్ష్యాలను అంచనా వేయడంలో గుర్తుంచుకొదగిన అంశాలు. |
| 10. 5 | | | : సారాంశం |
| 10. 6 | | | : మీ ప్రగతిని సమీక్షించుకునే నమూనా సమాధానాలు |
| 10. 7 | | | : చదవవలసిన గ్రంథాలు, ఉపయుక్త గ్రంథాలు |
| 10. 8 | | | : పాఠం చివరి అభ్యాసాలు |




## 10. 0 పరిచయం

ఇంతకు ముందు పాఠంలో ఇవిఎస్ (EVS) అంచనాకు  సంబంధించిన దృక్పధాలతో పాటుగా, అంచనా ఉద్దేశాన్ని, అంచనా రకాలను తెలుసుకున్నారు. పిల్లలను ఒకరితో ఒకరిని పోల్చడానికి గాని, స్థిరమైన సూత్రాలు గాని అంచనాలో ఉండవు. కానీ ప్రతి విద్యార్థి ఎంత బాగా నేర్చుకున్నాడు, నేర్చుకున్నది ఎలా ఆచరణలో పెట్టాడు అనే విషయాన్ని తెలుసుకోడానికి, ఫీడ్ బ్యాక్ ను గమనించి మరింత మెరుగ్గా నేర్పడానికి టీచర్ కు అంచనా తోడ్పడుతుంది.

ఇవిఎస్ అభ్యసనా లక్ష్యాల్లో ప్రజ్ఞానాత్మక, ప్రభావశీల, సైకోమోటార్ ప్రవర్తన కూడా ఉంటాయి. అందువల్ల ఫలితాల మూల్యాంకనకు పలువిధాలైన అంచనా నిపుణతలు ఉపయోగించాలి. అందువల్ల ఆచరణీయ ఉపకరణాలను, నిపుణతలను ఉపయోగించి అభ్యసన అంచనాకు, నేర్చుకొనడానికి ముఖ్యమైన సమాచారాన్ని రికార్డు చేయాలి. ఈ భాగంలో ఇవిఎస్ అంచనాకోసం సమర్థవంతమైన ఉపకరణాలు, నిపుణతలు గురించి తెలుసుకుందాం.

## 10.1. అభ్యసన  లక్ష్యాలు

ఈ పాఠం పూర్తయిన తర్వాత మీరు ఈ క్రింది విషయాలు తెలుసుకుంటారు.

- అభ్యసన అంచనాకు మెరుగైన అభ్యసనానికి సమాచారాన్ని ఎలా రికార్డు చెయ్యాలో చర్చించడం.
- ఇవిఎస్ కు ప్రయోజనకరంగా ఉండే అంచనా నైపుణ్యాలు వివరించడం.
- అంచనాకు వివిధ ఉపకరణాలు ఎలా ఉపయోగించాలో వివరించడం, ఎంపిక చేయడం. కింద పేర్కొన్నవి కూడా వీటిలో ఉంటాయి.
- ఎ) పరీక్షలు       బి) పరిశీలన షెడ్యూలు    సి) తనిఖీ జాబితాలు

  డి) మూల్యాంకన స్కేళ్ళు ఇ) దృశ్య – శ్రావణ రికార్డింగులు.




## అభ్యసన అంచనాకు, అభ్యసన కోసం అంచనా

వివిధ సందర్భాలలో విద్యార్థులు తమకు తెలిసిన విషయాన్ని ఆచరించి చూపగలిగే విధంగా బహుళ అవకాశాలు కల్పించే పలు రకాల అంచనా వ్యూహాలను టీచర్లు అనుసరించాలి. సమర్థమైన, సమాచారాన్ని అందించే అంచనా ఇది. అభ్యసన లక్ష్యాలు దీనితో నెరవేరుతాయి.

విద్యార్థుల అభ్యసన స్థాయిని సూచించే సమాచారాన్ని రికార్డు చేస్తూ దీనిని చేయాలి. తరగతిలో, పాఠశాల స్థాయిలో ప్రతి విద్యార్థి ప్రగతిని, అభివృద్ధిని రికార్డు చేయడానికి ఇది భూమికగా నిలుస్తుంది. ఏ ఉపకరణాన్ని అయినా ఉపయోగించి విద్యార్థుల అభ్యసనం ఏ స్థాయిలో ఉందో ఇచ్చే సమాచారాన్ని రికార్డు చేయడమే అభ్యసన అంచనా. రికార్డు చేసిన సమాచారం ఆధారంగా అభ్యసన కోసం తరువాత చేయాల్సిన కార్యకలాపాల ప్రణాళిక వేసుకొనడాన్ని అభ్యసనం కోసం అంచనా అంటారు. దీనినే 'పునరనుసంధానం' అని కూడా అంటారు.



## 10. 2. అంచనా ఉపకరణమంటే ఏమిటి?

మీరు ఎంపిక చేసుకున్నా అంచనా కోసం కావలసిన సమాచారాన్ని సేకరించడానికి పనికి వచ్చే వస్తువులు అంచనా ఉపకరణాలు. మీరు అనుకున్న అభ్యసన ఫలితం వచ్చిందా లేదా అని నిర్ణయించుకునే సమాచారాన్ని ఈ ఉపకరణాలు ఇస్తాయి. ఉపాధ్యాయులుగా పలురకాల అంచనా ఉపకరణాలను గురించి తెలుసుకొనడం, వాటి ప్రయోజనాలు, పరిమితులు తెలుసుకొని ఉపయోగించడం చేయాలి.

ఇవిఎస్ (EVS) జీవన నైపుణ్యాలకు సంబంధించినది. అందువల్ల టీచర్లు నిరంతర ఈ క్లిష్టమైన అధ్యాయనానికి తగినట్లుగా తమ ఉపకరణాలను వృద్ధి చేసుకుంటూ ఉండాలి. పరిశీలన షెడ్యూలు, తనిఖీ జాబితా, రేటింగ్ స్కేల్, దృశ్య శ్రావణ వీడియో రికార్డింగు సాధనాలు ఇవిఎస్ లో ఉపయోగపడే ఉపకరణాలలో కొన్ని.

## 10. 2. 1. అంచనా ఉపకరణాలను తయారుచేసుకొనడం, ఎంపిక చేసుకొనడం

అంచనా ఉపకరణాలను తయారు చేసేటపుడు, అవి అంచనా సూత్రాలకు అనుగుణంగా ఉండే విధంగా చూసుకోవాలి. ఆప్టే ఉపకరణం పరిగణించదగినది, విశ్వసనీయమైనది, సరళమైనది, న్యాయమైనది అయి ఉండాలి. ఈ నాలుగు అంశాలు గుణాత్మక అంచనా ఉపకరణాలు తయారు చేయడానికి మీకు తోడ్పడతాయి. నిర్ధిష్ట లక్ష్యాన్ని స్పష్టంగా వ్యక్తీకరించడం, అత్యంత ఉచిత నైపుణ్యాన్ని ఎంచుకొనడం, కావలసిన ఉపకరణాన్ని తయారుచేయడం,ఏ ఉపకరణం పరిగణించదగినదిగా, విశ్వసనీయంగా, సరళంగా ఉండేలా ఎప్పటికప్పుడు దాన్ని మెరుగుపరుస్తూ ఉండదమ్ కూడా అంచనా ఉపకరణాన్ని తయారుచేయడంలో ప్రాథమిక దశలు.

Notes

## 10. 2. 2. అంచనా ఉపకరణాలు : గుర్తుంచుకోదగిన అంశాలు.

**1. బోధన – అభ్యసన విషయానికి సరిపోయే ఉపకరణం అయి ఉండాలి.**

పిల్లలు నేర్చుకోడానికి వీలయిన విధంగా విషయాన్ని, నిపుణతను పరిగణిస్తూ ఉపకరణాన్ని తయారు చెయ్యాలి. మీ పరీక్షలలో అభ్యసన ఫలితాలను అల్లికగా నిర్మించాలి.అభ్యసన ఫలితాలను, అభ్యసన ఉపకరణాలను కూడా చెప్పాలి. ప్రతి పరీక్ష విషయానికి, అభ్యసన ఫలితాన్ని పరిశీలించాలి.

**2. పరీక్షలు గణించదగినవిగా, విశ్వసనీయంగా, సమతౌల్యం కలిగి ఉండాలి.**

విద్యార్థులు సాధించినది ఏమిటో నిర్ణయించటానికి వీలుగా తగిన విధంగా ఉంటేనే పరీక్షలు పరిగణించబడతాయి. పరీక్ష విశ్వసనీయంగా ఉండాలంతే కచ్చితంగా, నిరంతరం విద్యార్థి పనితీరును మూల్యాంకన చెయ్యాలి. అస్పష్టమైన ప్రశ్నలు, అస్పష్టమైన మార్గ దర్శకాలు, అనిశ్చితమైన స్కోరింగ్ ప్రమాణాల వల్ల విశ్వసనీయత దెబ్బతింటుంది. పరీక్షలో అభ్యసన ఫలితాలు, అభ్యసన భావాలు సమతౌల్యం కలిగి ఉండడం ముఖ్యం.

**3. సరళమైన భావనలతో ఆరంభించాలి.**

సరళమైన ప్రశ్నలతో పరీక్షలు ఆరంభించాలి. అంచనాకు సంబంధించిన భయాన్ని
విద్యార్థులకు కలుగకుండా ఇది తోడ్పడుతుంది.

**4. సమయాన్ని మారుస్తూ ఉండాలి.**

చాలా ఎక్కువ, చాలా తక్కువ సమయంలో పెట్టె పరీక్ష వల్ల అనుకున్న ఫలితం రాదు. తప్పు
ఒప్పు
పరీక్షకు అరనిముషం, బహుళ సమాధానాల ప్రశ్నలకు ఒక నిముషం, సంక్షిప్త సమాధానాలు
వాక్యాల్లో
రాయడానికి రెండు నిముషాలు, చిన్నవ్యాసానికి పది నిముషాలు లేదా పదిహేను నిముషాలు, వివరణాత్మక వ్యాసానికి ముప్పయి నిముషాలు కేటాయించాలి. మరో పది



Notes

నిముషాలు / అయిదు నిముషాలు విద్యార్థులు తమ సమాధానాలు సమీక్షించుకొనడానికి, పేపర్లు ఇవ్వడానికి కేటాయించాలి.

**5. పరోక్ష, ప్రత్యక్ష విషయాలు రెండూ చేర్చాలి.**

ప్రత్యక్షమంటే విద్యార్థులు అభ్యసించిన దాన్ని ప్రదర్శించి చూపడం, పరోక్షమంటే నేర్చుకున్న దాన్ని చెప్పడం లేదా ఇచ్చిన సందర్భంలో నేర్చుకున్న దాన్ని అన్వయించి చూపడం. ప్రత్యక్ష పద్ధతిలో ఆబ్జెక్టివ్ ప్రశ్నలు, వ్యాసాలు, విషయ సమర్పణలు, తరగతిలో అసైన్ మెంట్లు ఉంటాయి. పరోక్ష పద్ధతిలో సర్వేలు, ప్రాజెక్టులు, ప్రయోగాలు ఉంటాయి. పరీక్ష రూపొందిమ్చటానికి తగినంత సమయం కేటాయించాలి. పరీక్ష తయారుచేసేటప్పుడు మీరు అంచనా వేయాలనుకునే విషయాలు మీరు ఫలితాలు ఏ విషయంలో ఆశిస్తున్నారో దానికి తగిన విధంగా ఉండాలి. పరీక్ష విషయాల క్లిష్టత, పరిధులు, విధానం, స్కోరింగ్, విధాన విశ్లేషణలను జాగ్రత్తగా రూపొందించాలి.

**మీ ప్రగతిని సమీక్షించుకోనండి – 1**

**ఎ)** అభ్యసన అంచనా అభ్యసన కోసం అంచనాల మధ్య తేడాను చెప్పండి.

\- - - - - - - - - - - - -

**బి)** ఉత్తమ అంచనా ఉపకరణాల ముఖ్య లక్షణాలేవి?

\- - - - - - - - - - - - -

## 10. 3 అంచనా నైపుణ్యాలు

ఉపకరణాన్ని ఉపయోగించే ప్రక్రియ / విధానాన్ని నైపుణ్యం అనవచ్చు. 'ఉపకరణాలు' సాధనాలు. సాధనాలను ఉపయోగించే విధానం 'నైపుణ్యం'. గుణాత్మక ఉపకరణాలు, ఉత్తమ నైపుణ్యాల కలయిక వల్ల కార్యసాధకమైన, అర్ధవంతమైన అంచనాకు వీలుంటుంది.

విద్యార్థుల జ్ఞాన సముపార్జనకు ఎన్ సి ఎఫ్2005 (NCF2005) లో ప్రాముఖ్యమివ్వడం జరిగింది. పర్యావరణకు సంబంధించిన జ్ఞానాన్ని పిల్లలు తమంతా తామే పద్ధతిలి నిరంతరం నేర్చుకుంటూనే ఉంటారు. పిల్లల అభ్యసనంలో ఇటువంటి గతిశీలత ఉన్నప్పుడూ, అందరినీ కలిపి ఒకేలా అంచనా వేయడం గాని, ఒకేసారి అంచనా వేయడంగాని ఉచితమా? అనే ప్రశ్న ఉదయిస్తుంది. బహుశా కాదు. ఎందుకంతే ప్రతి బిడ్డకూ తనదైన అభ్యసన విధానం, అభిరుచి ఉంటాయి.పిల్లల అభ్యసనంలో ఉన్న గతిశీల స్వభావాన్ని, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎన్ సి ఎఫ్ సమగ్రమైన, నిరంరత అంచనాకు అత్యంత ప్రాధాన్యమిచ్చింది. సమగ్ర అంచనా ప్రక్రియలకు టీచర్ వివిధ రకాల అంచనా నైపుణ్యాలు కలిగి ఉండాలని మీకు తెలుసు – మౌఖిక, లిఖిత, ప్రదర్శనాత్మక.

ఇవిఎస్ అభ్యసన అంచనాలో ఉపయోగించే కొన్ని నైపుణ్యాలను చూద్దాం.

### 10. 3. 1. మౌఖిక నైపుణ్యాలు

మీకు మౌఖిక పరీక్షల గురించి తెలుసు. ఇవి ఒక వ్యక్తి ముందు గాని, పేనెల్ ముందు గాని, తరగతిలో గాని జరుగవచ్చు. విద్యార్థులు ప్రత్యక్షంగా టీచర్ కు సమాధానం చెప్పడం గాని, తయారుచేసి తెచ్చిన సమాధానాలు చెప్పడం గాని చేయవచ్చు. ఇవిఎస్ లో ప్రాయోగిక పరీక్షలో అనుబంధ పరీక్ష కూడా కావచ్చు. మౌఖిక ప్రశ్నలు, చర్చ, వాదోపవాదాలు, క్విజ్, డ్రామా లను దీని కోసం ఉపయోగించుకొనవచ్చు.

**ప్రయోజనలు**

- విద్యార్థి భావ ప్రసార నైపుణ్యాలు, జ్ఞానం రెండింటినీ పరీక్షించుకోవచ్చు.
- పదజాలాన్ని అభివృద్ధి చేసుకొనడానికి, తర్కశాహంగా ఆలోచనా శక్తిని పెంపోందించుకోనడానికి ముఖ్యం.
- తక్షణ ఫీడ్ బ్యాక్ వల్ల విద్యార్థులు పరీక్ష సమయములోనే నేర్చుకునే అవకాశం ఉంటుంది.
- ఎక్కువ మంది పిల్లలను ఒకేసారి పరీక్షించవచ్చు.

**పరిమితులు**

- వివరణాత్మక జ్ఞానం, విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాల పరీక్షను అంత సమర్ధంగా చేయలేకపోచ్చు.
- ప్రణాళికను వేసుకొనడానికి, నిర్వాహణకు ఎక్కువ సమయం అవసరం.
- దానంతటదే లిఖిత రికార్డు తయారు కాదు.

విద్యార్థులకు లిఖిత పూర్వకంగా ఫీడ్ బ్యాక్ అందే విధంగా టీచర్లు తనిఖీ జాబితాను ఉపయోగించి మౌఖిక పరీక్షలు నిర్వహించి, దాని ఫోటో కాపీని విద్యార్థులకు ఇవ్వాలి.

## 10. 3. 2. లిఖిత నైపుణ్యాలు

ఇటువంటి నైపుణ్యాలలో భాగంగా స్వయంగా తయారు చేసిన ప్రశ్నలు/సందర్భాలు ఇచ్చి నిర్ణీత సమయంలో ప్రతిస్పందించమని అడుగవచ్చు. ఇవి వ్యాసరూపం, చిన్న సమాధానాలు లేదా ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఉండవచ్చు.

## 10. 3. 2. 1. వ్యాసరూప పరీక్షలు

వ్యాస విషయాలకు తక్కువ సమయం పడుతుంది. వీటి ద్వారా సంక్లిష్ట అభ్యసన లక్ష్యాలను పరీక్షించవచ్చు. ప్రశ్నకు సమాధానం రాసే ప్రక్రియలను పరీక్షించవచ్చు. సరైన సమాధానాలు రాయడానికి విద్యార్థి లేఖన నైపుణ్యాలు, అక్షర, వ్యాకరణ దోషాలు లేకుండా రాసే నైపుణ్యాలు అవసరమవుతాయి.



Notes

**ప్రయోజనాలు**

విద్యార్థి వ్యాస రూపంలో తన స్వతంత్రంగా వ్యక్తీకరించగలడు. తద్వారా అతని వ్యక్తిత్వం బయట పడుతుంది. విద్యార్థి సఫలత, అభివ్యక్తి శక్తి, లేఖన సమర్ధత, వ్యక్తిత్వాలను మూల్యాంకన చేయవచ్చు.

**పరిమితులు**

వ్యాస రూపంలో కొన్ని ప్రశ్నలనే అడగగలం. విషయం అంతగా పరిగనించదగినది కాకపోవచ్చు. వ్యక్తులను బట్టి మూల్యాంకనలో పొరపాట్లు జరగవచ్చు.

## 10. 3. 2. 2. చిన్న సమాధానాల పరీక్షలు.

ఒకటి లేదా రెండు వాక్యాలలో, ఒక పేరాలో కొన్ని ప్రశ్నలకు అవసరాన్ని బట్టి సమాధానం రాయాల్సి ఉంటుంది. ఈ పరీక్షలు రాయడానికి సులభంగా ఉంటాయి. కాని బహుళ సమాధాన ప్రశ్నల కన్నా మార్కులు తక్కువగా వస్తాయి.

## 10. 3. 2. 3 ఆబ్జెక్టివ్ పరీక్షలు.

లక్ష్యాలు, అవసరాలను బట్టి టీచర్ తన అనుభవాన్ని ఉపయోగించి ఈ పరీక్షలు రూపొందిస్తారు. ఇవి ఎంతో విషయ నిష్టంగా, పరిగనించదగినదిగా, విశ్వసనీయంగా మార్కులు బాగా వచ్చే విధంగా ఉంటాయి. ఇవిఎస్ లో ప్రమాణాత్మక అంచనాకు వీటిని ఎక్కువగా ఉపయోగిస్తారు.

**ప్రధానమైన కారణాలు:** గుణాత్మక విశ్లేషణకు ఈ పరీక్షలు అంతగా పనికి రాకపోవచ్చు.

### ఆబ్జెక్టివ్ ప్రశ్నలు

**1.** పునశ్చరణ ప్రశ్నలు – అంతకు ముందు నేర్చుకున్న విషయాలు ఎంతవరకు గుర్తున్నాయో పరీక్షించే ప్రశ్నలు.

ఎ. గాలిలో నైట్రోజన్ సాతమెంత?

బి. మీ పాఠశాల ఆవరణలో పెరిగే ఒక పొద పేరు రాయండి?

**2.** గుర్తించే ప్రశ్నలు – ప్రశ్నలను గుర్తుపెట్టుకుని సమాధానాలు రాయాలి. ఇవి ఊహించి రాయాలి కింది విధంగా

ఉండవచ్చు.

ఎ. పాముకు వెన్నెముక ఉండదు. ( తప్పు / ఒప్పు)

బి. పాలిథిన్ నెలలో కలిసిపోతుంది. (తప్పు / ఒప్పు)

సి. గాలిలో ఉండే ఆక్సీజెన్ (ప్రాణ వాయువు) సాతమెంత?

సమాధానం – ఎ) 78%  బి) 25%  సి) 80%  డి) 21%

**3.** కింది వాటిని జత పరచండి – ఈ పరీక్షలో ఒక పదానికి సరిపోయే కచ్చితమైన పదాన్ని గుర్తించాల్సి ఉంటుంది.

| | |
|---|---|
| 1. కప్ప | ఎ. నేల నాణ్యత |
| 2. పాము | బి. ఉభయ చరం |
| 3. వానపాము | సి. కోరలు |
| | డి. క్షీరదం |

**4.** కింది జంతువులను పరిమాణంలో చిన్న వాటి నుంచి పెద్ద వాటిని వరుసగా రాయండి.

చుంచు, ఏనుగు, దోమ, ఆవు, పిల్లి, సింహం, కుక్క.

Notes



Notes

**5.** పూరించే రకం – ఇవి రెండు రకాలు –

ఎ) ఖాళీలో రాయదగిన పదాలను ఇవ్వాలి.

( ________ ఒక పక్షి ( గబ్బిలం, పావురం, తేనెటీగ, ఎగిరే కప్ప)

బి) ఉన్నత స్థాయి అవగాహనను, జ్ఞాపక శక్తి అవసరమయ్యేవి. పదాలు ఇవ్వరు.

( _________ ప్రాణులు జీవించడానికి అవసరమైన వాయువు)

**6.** బహుళ సమాధాల ప్రశ్నలు. ఒక ప్రశ్నకు ఎక్కువ సమాధానాలు ఉంటాయి. కనీసం నాలుగు ఇచ్చి ఒక

సమాధానం సరైనది గుర్తించమంటారు. ప్రాధమిక స్థాయిలోని పెద్ద తరగతులకు దీనిని ఉపయోగించ వచ్చు.

**ప్రయోజనాలు -** తక్కువ సమయం పడుతుంది, మార్కులు, గ్రేడ్ ఎక్కువ వస్తాయి, ఎక్కువ విషయాలు అడగ-

వచ్చు, ఎక్కువ క్లిష్టత ఉంటుంది.

**పరిమితులు** – తయారుచేయడానికి ఎక్కువ సమయం పడుతుంది. వైఖరిని పరీక్షించలేదు, ఊహించడాన్ని

ప్రోత్సహిస్తుంది.

## 10. 3. 3. పనితీరు ప్రదర్శనా పరీక్షలు

ఇది విద్యార్థి పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించడం పైన కేంద్రీకృతమైనది.ఒక పనిని లేదా కార్య కలాపాన్ని చేస్తున్నపుడు విద్యార్థిని అంచనా వేసే పరీక్ష. విద్యార్థి పనిచేస్తుండగా

టీచరు గాని, అనుభవ మున్న పరిశీలకుడుగాని, చూసి మూల్యాంకన చేసి తగిన ప్రయోజనకరమైన వ్యాఖ్యలు చేస్తారు.

పనితీరును పరిశీలించే పరీక్షలలో ఒక ప్రయోగాన్ని చేసేటపుడు విద్యార్థి తగినంత సమయంలో ఏ దశలలో పని చేస్తున్నాడు, సూచనలు పాటించడం, డ్రాయింగులు వేయడం, సామగ్రిని ఉపయోగించడం, వాస్తవమైన లేదా కల్పిత పరిస్తితులలో పనితీరు మొదలైన వాటిని గమనించడం జరుగుతుంది. దీనిని వ్యక్తిగతంగా ఒక్కొక్కరికి గాని, గ్రూపులకు గాని నిర్వహించవచ్చు. ఇవిఎస్ అభ్యసన అంచనాలో విద్యార్థుల నైపుణ్యాల ప్రదర్శన విషయంలో పనితీరు ప్రదర్శన పరీక్షలు నిర్వహించవచ్చు.

**<u>ప్రయోజనాలు, పరిమితులు:</u>**

పనితీరు గమనించే పరీక్షల ద్వారా విద్యార్థి అభ్యసనం గురించి టీచర్ విలువైన విషయాలు తెలుసుకుంటారు. విద్యార్థి అభ్యసన శైలి, పనితీరు గురించిన సమగ్ర సమాచారం టీచరు గ్రహిస్తారు. టీచరు కు, విద్యార్థికి మధ్య భావ ప్రసారం బలపడి, స్వీయ అంచనా అవకాశం బలపడుతుంది. వివిధ జీవ నైపుణ్యాల అంచనాలకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది – సహకారం, ఇతరుల అభిప్రాయానికి విలువనివ్వడం, సహాయం చేసే లక్షణాలు మొదలైనవి. దీనికి చాలా సమయం పడుతుంది – పరిశీలన నిర్వహించడానికి, నైపుణ్యాలు రికార్డు చేయడానికి సమయం చాలా కావాల్సి ఉంటుంది.

## <u>10. 3. 4. ఇవిఎస్ లో అనుకృత సమాధానాలు దిద్దడం.</u>

### ( వ్యాస పరీక్షలో ఒక రకం )

అనుకృత సమాధానాలు దిద్దడం, విస్తరించడం, విమర్శించడం చేసేలా ఒక పరీక్షను విద్యార్థుల కోసం తయారుచెయ్యాలి. పరీక్ష తేదీకి రెండు వారాల ముందుగా, తరగతిలో విద్యార్థులకు పది నుంచి పన్నెండు వ్యాసరూప ప్రశ్నలు ఇచ్చి, తరగతిలో వాటిని చర్చించాలి.అసలు పరీక్ష కోసం వాటిలో నాలుగు ప్రశ్నలు ఇవ్వాలి. వ్యాసాలను పిల్లలు సరిదిద్ది, ఎడిట్ చేసి, విస్తరించి, ఖండించే విధంగా ఉండేలా నిపునంగా తయారు చేసి ఇవ్వాలి.

ఆ వ్యాసరూప సమాధానాలను సాధారణ అపోహలు, సరైనవే అయినా అసంపూర్ణ ప్రతిస్పందనలు గాని, అర్థరహితమైన భావనలతో గాని తయారుచేయాలి. కొన్ని సార్లు సమాధానాల్లో ఒకటి లేదా రెండు తప్పులుండాలి. ఇటువంటి పరీక్షలు విద్యార్థులకు సరదాగా అనిపించడమే కాకుండా అవగాహన నైపుణ్యాలు పెంపొందుతాయి. అనుశీలించడం / నిర్ణయం తీసుకొనడం, ఎడిటింగ్, సరిదిద్దడం, అభివ్యక్తి నైపుణ్యాలు వృద్ధి చెందుతాయి. ఇటువంటి పరీక్షల ద్వారా అవగాహన సామర్థ్యాలు పెంపొందడమే కాకుండా, విమర్శనాత్మక విశ్లేషణ కూడా అలవాడుతుంది.

## 10. 3. 5 పరిశీలన నైపుణ్యం

పరిశీలన అంటే విషయాలను ఒక ఉద్దేశంతో గమనించడం. ఇవిఎస్ అంచనాలో ప్రవర్తనా పరిశీలన విలువైన అంచనా నైపుణ్యం. దీనికి సాటి మరొకటి లేదు. ఒక భావనను అవగాహన చేసుకుని అనువర్తించడం లేదా ఇవిఎస్ లో వివిధ సందర్భాలలో మూల్యాంకన కోసం గాని విద్యార్థుల నైపుణ్య పరిశీలనకు దీనిని ఉపయోగించవచ్చు. సమాచారము, జ్ఞానము మాత్రమే గాక విద్యార్థుల వైఖరి, విలువలను కూడా తెలుసుకొనవచ్చు. పరిశీలన నైపుణ్యాలను తరగతి గదిలో విద్యార్థుల మధ్య పరస్పర వ్యవహారాన్ని కూడా పరిశీలించవచ్చు. ఉదాహరణకు:

- పర్యావరణం పట్ల విద్యార్థుల వైఖరి, పని అలవాట్లు.
- స్వతంత్రంగాను, అందరితో కలిసి పని చేసే సామర్థ్యం.
- సమస్యా పరిష్కార సామర్థ్యాలు.
- తరగతిలో భిన్నత్వానికి ప్రతిస్పందించడం.
- ఆలోచనలు, అవగాహన పెంపొందించుకోనడం.

పరిశీలన నైపుణ్యంలో వాడే వివిధ ఉపకరణాలలో పరిశీలన షెడ్యూలు, రేటింగ్ స్కేల్స్, స్కోరు కార్డులు ఉంటాయి. ఇవిఎస్ అంచనాలలో సమాచారాన్ని రికార్డు చేయడానికి ఉపయోగించే ఉపకరణాలను గురించి చర్చిద్దాం.

Notes

**<u>ఎ) పరిశీలన షెడ్యూల్</u>**

మీ అంచనా రిజిష్టరులో ఒక్కో విద్యార్థికి ఒక్కో పుటకు కేటాయించాలి. బడి పని దినాల్లో గాని, సంవత్సరం పొదువునా గాని ప్రతి విద్యార్థికి సంబంధించిన వివరమైన పరిశీలన రికార్డు మీరు తయారు చెయ్యాలి. దీనిలో మీరు గమనించవలసిన అంశాలు.

విద్యార్థులను అంచనా వేయడానికి పరిశీలన షెడ్యూలు లో గమనించవలసిన అంశాలు.

ఎ) పనిలో విద్యార్థి ఉండే విధానం.

బి) బృందాలతో కలిసి పనిచేయడం.

సి) స్వతంత్రంగా పనిచేయడం.

డి) బృంద సభ్యుల పట్ల పైఖరి / ఆలోచనలు.

ఇ) వనరుల ఉపయోగం / నిర్వహణ.

ఎఫ్) అందరి పట్ల చూపే గౌరవం.

జి) శ్రమకు విలువనివ్వడం.

హెచ్) నేర్చుకోవాలనే కోరిక / అభిలాష.

ఐ) వివిధ విషయాలకు జ్ఞానాన్ని అనువర్తింపజేయడం.

జె) సిఫారసులు / తదుపరి కార్యక్రమం / ఫీడ్ బ్యాక్.

**<u>బి) రేటింగ్ స్కేలు</u>**

ఒక పరిశితి, వస్తువు, పని పట్ల అభిప్రాయం లేదా తీర్పును వ్యక్తం చేయడాన్ని రేటింగ్ అని అంటారు. ఈ అభిప్రాయాలకు పరిమాణాత్మకంగా గాని, గుణాత్మకంగా గాని ఒక స్కేలు లో వ్యక్తం చేస్తారు. రేటింగ్ స్కేలు నిర్మాణానికి, ఏ అంశాలను కొలవాలో టీచర్ గుర్తిస్తారు. ఒక స్కేలులో యూనిట్లు కేటగిరీలు ఉంచి ఆఅంశాన్ని
ఇలా కొలవాలని నిర్ణయిస్తారు.

**చెత్తను పారవేయడం గురించిన అవగాహనకు సంబంధించిన రేటింగ్ స్కేలు, దానికి సంబంధించిన విలువలు, అభిప్రాయాలు.**

Notes

| క్రమ సంఖ్య | అభిప్రాయాలు | బలంగా అంగీకరిస్తాను | అంగీకరిస్తాను | అనిశ్చిత | అంగీకరించను | బలంగా తిరస్కరిస్తాను |
|---|---|---|---|---|---|---|
| **1.** | ఇంటిని శుభ్రంగా ఉంచడం తల్లిపని | | | | | |
| **2.** | చెత్తను ఇంటి నుంచి పారేయ్యాలి. | | | | | |
| **3.** | వివిధ రకాల చెత్త వెయ్యడానికి భిన్నమైన చెత్త డబ్బాలుండాలి. | | | | | |
| **4.** | పాలిథీన్ సంచులను మళ్ళీ ఉపయోగించాలి | | | | | |
| **5.** | పాలిథీన్ సంచుల బదులు కాగితం సంచు లను వాడకూడదు. | | | | | |



Notes

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **6.** | మా ఇంటి శుభ్రతకు నాదే బాధ్యత. | | | | | |
| **7.** | చెత్తను తగుల బెట్టాలి. | | | | | |
| **8.** | పాలిథీన్ సంచుల వల్ల మట్టి కలుషితం అవుతుంది. | | | | | |
| **9.** | కూరగాయల చెత్తతో కంపోస్టు తయారు చెయ్యాలి. | | | | | |
| **10.** | ప్రతి నివాస కాలనీలో పారిశుధ్య వ్యవస్థ సక్రమంగా ఉండాలి. | | | | | |

**సి) <u>దృశ్య, శ్రవణ రికార్డింగులు</u>**

ఇటువంటి రికార్డింగుల వల్ల టీచరు కి కూడా తన పనితీరు గురించి విలువైన ఫీడ్ బ్యాక్ లభిస్తుంది. అభ్యసన పరిస్థితికి సంబంధించి మాటలే కాకుండా మౌఖికేతర భావ ప్రసారాన్ని కూడా ఈ రికార్డింగులు చూపిస్తాయి. యంత్రానికి పక్షపాతం ఉండదు కనుక మీరు పూర్తిగా స్వేచ్ఛగా ఉండవచ్చు.

## 10. 3. 6. ఇవిఎస్ అంచనాకు అదనపు ఆలోచనలు.

**1. ‘ఆట’ పరీక్ష**

బోర్డు ఆట గాని, పదాల ఆటగాని తయారు చెయ్యమని విద్యార్థులకు చెప్పాలి. దీనిలో ఇవిఎస్ కు సంబంధించిన అంశాలుండాలి. ఉదా: ‘మొక్కల ప్రపంచం’, ‘నీరు’ మొదలైనవి. ఆటలో నియమాలు, సూత్రాలను కూడా విద్యార్థులనే తయారుచెయ్యమనాలి.

**2. ఇంటిలో పరీక్షలు**

ఇంటి వద్ద పుస్తకాలు, సామగ్రి, ఇతర అందుబాటులో ఉన్న విద్యాత్మక వనరులతో విద్యార్థులు తమదైన శైలిలో ఈ పరీక్షలు పూర్తి చేస్తారు. తరగతిలో విద్యార్థులతో మాట్లాడే సమయాన్ని హరించకుండా ఇంటిలో పరీక్షల వల్ల టీచరు కు సమయం లభిస్తుంది. అంతేగాక విద్యార్థులు బాగా ఆలోచించి సమాధానాలు రాయడానికి వారికి కూడా సమయం లభిస్తుంది.

**3. పుస్తకాలు చూసి పరీక్షలు రాయడం**

దీని ద్వారా పుస్తకాల సహాయంతో విద్యార్థులు సమాధానాలు రాయవచ్చు. అర్థం కాకుండా కంఠస్థం చేయాల్సిన పని లేదు.

**4. సమూహ పరీక్షలు**

తరగతిలో జరుపవచ్చు. ఇంటి దగ్గర కూడా చేయవచ్చు. సాధారణంగా సమూహ పరీక్షలకు అను- కూలంగా స్పందిస్తారు. ప్రత్యేకించి ఇవిఎస్ లో ఈ నైపుణ్యం అత్యంత ప్రయోజనకరం. సహకార అభ్యసనం (బ్లాక్ 2 లో చూడండి) గురించి మీకు తెలుసు. సహకార అభ్యసనం వెనుక ఉన్న సిద్ధాంతాన్ని గుర్తుచేసుకోండి. ఈ కింది ఉదాహరణను దానికి సమన్వయించండి.

సుకేశి ఉత్సుకత ఉన్న టీచర్. అయిదో తరగతిలో ఇవిఎస్ అభ్యసనాన్ని అంచనా వేయటానికి సమూహ పరీక్ష నైపుణ్యాన్ని ఉపయోగించారు. ఆమె తరగతిని 7 చిన్న సమూహాలుగా విభజించి ఇంద్ర ధనుస్సు రంగుల పేర్లు పెట్టారు. (వయొలెట్, ఇండిగో, నీలం, ఆకుపచ్చ, పసుపుపచ్చ, నారింజ, ఎరుపు).ఒక్కో సమూహంలో 5 గురు పిల్లలున్నారు.

సమూహాల్లో పిల్లలకు వివిధ అభ్యసన సామర్థ్యాలు, సాయిలులు ఉన్నాయి. ఎరుపు సమూహంలో షామీమ్, జాన్ త్వరగా నేర్చుకుంటారు. రమణ్ సగటు తెలివేటలు గలిగి ఉంటే, సిద్ధార్థ, మణిందర్ నిధానంగా అభ్యసించేవారు. సమూహాలు ఏర్పరచేటపుడు ప్రతి సమూహంలో రకరకాల అభ్యసన పద్ధతులున్న వారు ఉండేలా సుకేశి టీచర్ జాగ్రత్త తీసుకున్నారు.

**5. జతలుగా చేసి పరీక్షించడం**

పిల్లలు జతలుగా కలిసి ఒకే సమస్య/ విషయం/ప్రశ్న గురించి పని చేస్తారు. జతలు స్వయంగా ఏర్పడవచ్చు. ఎంపిక చేసి నిర్ణయించవచ్చు. పిల్లలను జతలుగా ఉంచి పుస్తకాలు చూసి రాయమనవచ్చు, చర్చించమనవచ్చు. కాని సమాధాన పత్రాలు ఎవరికి వారు తయారుచెయ్యాలి.

**మీ ప్రగతిని సమీక్షించుకోనండి – 2**

**1.** ఇవిఎస్ కు అంచనా నైపుణ్యాలలో ఏది ఉత్తమం, ఎందువల్ల?

- - - - - - - - - - - - -

## 10. 4. ఇవిఎస్ లోని వివిధ అభ్యసన లక్ష్యాలను అంచనా వేయడంలో గుర్తుంచుకొదగిన అంశాలు.

- **రకరకాల పద్ధతులను పాటించండి.**

  ఇవిఎస్ లో రకరకాల అభ్యసన ఫలితాలు ఉంటాయి. కనుక, అన్నీ విధానాలు కలిపిన దృక్పథాలు పాటించడం.

- **పరీక్షించడానికి భిన్నమైన నైపుణ్యాలను ఉపయోగించండి.**

పిల్లలు భిన్న వ్యక్తిత్వాలు, అభ్యసన అభిరుచులు ఉంటాయి కనుక అంచనా పరీక్షలు కూడా రాకర్మాలుగా ఉండే వాటి విద్యార్థి ఎదగడానికి, నేర్చుకొనడానికి అవకాశం ఉంటుంది.

- **నైపుణ్యాలు పరీక్షించే ప్రశ్నలు రాయండి.**

ఇవిఎస్ లక్ష్యాలు కూడా ఉన్నత నైపుణ్యాల అభివృద్ధి కోసం కనుక పరీక్షలలో పునశ్చరణ విషయాలనే కాక, ఇతర విషయాలు కూడా చేర్చాలి. సమస్యా పరిష్కారం, అనువర్తన భావనలు వంటి నైపుణ్యాలు,కొత్త పరిస్థితులకు తగిన సూత్రాలు వంటి నైపుణ్యాలు అంచనా వేసే విధంగా, ప్రదర్శన, సవరించడం, నిర్వహించడం, తయారుచేయడం, స్వయంగా తయారుచేయడం, సంబంధాలను గ్రహించగలగడం, చూపించడం, పరిష్కరించడం, ఉపయోగించడం వంటి నైపుణ్యాలు పరీక్షించే ప్రశ్నలుండాలి.

- **విద్యార్థుల విశ్లేషణాత్మక సామర్థ్యాలు అవగాహన చేసుకోవాలి.**

(వాచ్యంగా చెప్పని ఆలోచనలు గాని, తర్కశహమ్ కాని, విషయాలను కాని గుర్తించడం, వాస్తవానికి, ఊహకు గల తేడాను గుర్తించగలిగే సామర్థ్యం.) పటాలు, తేడాలు గ్రహించడం, పోలికలు గ్రహించడం, వివరించడం, ఊహించడం, గుర్తించి చెప్పడం, సంబంధం చెప్పడం, ఎంపిక చేయడం, పేరు చేయడం, ఉపవిభజన చేయడం వంటి నైపుణ్యాలు వెలికి తీసే ప్రశ్నలు ఉపయోగపడతాయి.

- **సంయోజన సామర్థ్యం నేర్చుకునేలా ఉండాలి.**

వివిధ విషయాల అభ్యసనాంశాల సంబంధం గ్రహించి సమీకృతం చేయడం. సృజనాత్మక ఆలోచనలతో సమస్యా పరిష్కారం చేయడం.

**<u>అడగవలసిన ప్రశ్నలు:</u>** తరగతి వారీగా విషయ విభజన, కలపడం, సంకలనం, ఆలోచించడం, డిజైన్ చేయడం, వివరించడం, సృషించడం, నిర్వహించడం, ప్రణాళిక, పునరేర్పాటు, పునర్నిర్మాణం పునస్సమీక్షించడం, చెప్పడం.



Notes

- **మూల్యాంకన నైపుణ్యాలు తెలుసుకోవాలి. (నిర్ణయించడం, అంచనా వేయడం).**

  **<u>అడగవలసిన ప్రశ్నలు:</u>** పనితీరు ప్రదర్శన, అనుసరణ, ప్రణాళిక, కార్యకలాపాల నిర్వాహణ ద్వారా విద్యార్థుల అవసరాలను గుర్తించడం. విద్యార్థులను అంచనా వేసే సమయంలో సరళంగా వ్యవహరించండి.

## 10. 5. సారాంశం

అంచనా ఉద్దేశాలలో అభ్యసన అంచనా, అభ్యసనాన్ని పెంపొందించడం అభ్యసన కోసం అంచనా రెండూ ఉంటాయి. అభ్యసన అంచనాలలో రికార్డు చేసిన సమాచారాన్ని నివేదించడమైతే, అభ్యసనం కోసం అంచనాలో ప్రణాళిక, ఇవిఎస్ అభ్యసనంలో మరింత వృద్ధి కోసం కార్యకలాపాలు నిర్వహించడం ఉంటాయి. అభ్యసన సమాచారాన్ని రికార్డు చేయడం సమర్ధవంతమైన అంచనాకు కీలకం. అంచనా ఉపకరణాల ద్వారా అభ్యసన సమాచారాన్ని పొందవచ్చు. ఇవిఎస్ అంచనాలో సమాచారాన్ని రికార్డు చేయడం కోసం ఉపయోగించే ఉపకరణాలు, నైపుణ్యాలు ఇవి.

నిర్దిష్ట లక్ష్యాలు, పనుల కోసం, ఉపకరణాలు పరిగణించదగినవి, విశ్వసనీయమైనవని టీచర్ నిర్ధారించుకుని తగిన విధంగా అంచనా వెయ్యాలి. అంచనాకు పరీక్షని ఎంచుకునేటపుడు వారు చాలా జాగ్రత్తగా దానిని రూపొందించాలి. పరిశీలన షెడ్యూల్, తనిఖీ జాబితా, రేటింగ్ స్కేలు, దృశ్య శ్రవణ రికార్డింగులు ఉపకరణాలలో కొన్ని. అభ్యసన ఫలితాలతో పరీక్షలకు స్పష్టమైన ప్రత్యక్ష సంబంధం ఉండాలి, సమతౌల్యం, సమగ్ర అవగాహన కలిగి వైవిద్య భరితంగా ఉండాలి.పరిమాణాత్మక, గుణాత్మక కొలమానాలు రెంటినీ టీచర్ ఉపయోగించాలి. అభ్యసనను పెంపొందించే విధంగా సానుకూల, సూచనాత్మకమైన బ్యాక్ నిచ్చే విధంగా టీచర్ అంచనా పద్ధతులను ఎంపిక చేసుకోవాలి.


Notes

## 10. 6. మీ ప్రగతిని సమీక్షించుకొనడానికి నమూనా ప్రశ్నలు.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 1**

**ఎ)** ఏదైనా ఉపకరణాన్ని ఉపయోగించి విద్యార్థులు ఎంత బాగా నేర్చుకున్నారో తెలుసుకునడానికి సమాచారాన్ని రికార్డు చేయడం అభ్యసన అంచనా.

రికార్డు చేసిన సమాచారం ఆధారంగా, అభ్యసన కోసం తదుపరి కార్యక్రమాల ప్రణాళిక రూపొందిస్తే, అది అభ్యసన కోసం అంచనా. దీనినే పునరను సంధానం (Remidiation) అంటారు.

**బి)** మంచి ఉపకరణం ఇలా ఉండాలి.

1. బోధన – అభ్యసన విషయాలను జతపరచేలా ఉండాలి.
2. పరిగణించదగినదిగా, విశ్వసనీయంగా, సమతౌల్యం కలిగి ఉండాలి.
3. సరళమైన భావనలతో మొదలవ్వాలి.
4. సమయం ఎంత పడుతుందో కూడా చూసి పరీక్ష రూపొందించాలి.
5. ప్రత్యక్ష, పరోక్ష అంశాలు రెంటినీ చేర్చాలి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి -2**

మీ సమాధానాన్ని రాయండి /చెప్పండి.

## 10. 7. చదువదగిన గ్రంథాలు – ఉపయుక్త గ్రంథాలు

ఇవి English లో చూసి Type చెయ్యండి.

## 10. 8. పాఠం చివరి అభ్యాసాలు.

1. మీకు నచ్చిన ఇవిఎస్ అంశాన్ని గురించి మీ విద్యార్థుల అభ్యసన అంచనాకు పరిశీలన షెడ్యూలు తయారుచెయ్యండి.

2. ఇవిఎస్ అభ్యసన అంచనాకు దృశ్య – శ్రవణ రికార్డింగు ఏ విధంగా ప్రయోజనకరమో ఉదాహరణలతో వివరించండి.

## పాఠం 11 - విద్యార్థుల అవగాహనను పెంపొందించడానికి అంచనా ఫలితాలు ఉపయోగించడం.



Notes

**విషయ క్రమం :**


11.0 :పరిచయం

11.1 : అభ్యసన లక్ష్యాలు

11.2 :విద్యార్థుల ప్రగతిని నివేదించడం

11.2.1 :కార్యసాధకమైన, సమాచార మిచ్చే నివేదన సూత్రాలు

11.2.2 :అంచనా ఫలితాల ఫీడ్ బ్యాక్

11.2.3 :నమూనా రిపోర్టు కార్డులు

11.2.4 : ప్రగతిని నివేదించడానికి పోర్ట్ ఫోలియోలు

11.3 :అభ్యసన లోటు పాట్ల విశ్లేషణ : పరిశోధనాత్మకంగా పరీక్షించండం

11.3.1 :పరిశోధనాత్మకంగా పరీక్షించవలసిన అవసరం, ప్రయోజనం

11.3.2 :పరిశోధనాత్మక పరీక్షలను రూపొందించడం

11.4 :బోధన – అభ్యసన ప్రక్రియను సమీక్షించి, విశ్లేషించడం

11.5 :ఇవిఎస్ అభ్యసనాన్ని మెరుగు పరచడానికి సవరణాత్మక కార్యకలాపాలు

11.6 :సారాంశం

11.7 : మీప్రగతిని సమీక్షించుకోవడానికి నమూనా ప్రశ్నలు

11.8 : చదువదగిన గ్రంధాలు – ఉపయుక్త గ్రంధాలు

11.9 :పాఠం చివరి అభ్యాసాలు



Notes

## 11.0 పరిచయం :

ముందు చదివిన పాఠాలలో ఇవిఎస్ అభ్యసనంలో విద్యార్థుల సఫలత, ప్రగతిలను కార్య సాధకంగా అంచనా వేయడం గురించి మీరు నేర్చుకున్నారు. బోధన – అభ్యసనలకు అంచనా మార్గదర్శకంగా నిలుస్తుందని మీకు తెలుసు. ఒక వేళ అభ్యసనంలో అంచనా ఉద్దేశం అభ్యసనాన్ని పెంపోందించడం. అందువల్ల అంచనాలో పరీక్షను మించిన అంశాలుంటాయి. బోధన – అభ్యసనలను పర్యవేక్షించడానికి, మెరుగుపరచడానికి రూపొందించిన ఎన్నో నియత, అనియత కార్యకలాపాలు దీనిలో ఉంటాయి. అయితే అంచనా ఫలితాలను తరగతిలో బోధన – అభ్యసన ప్రక్రియను అర్థవంతంగా మెరుగుపరచకపోతే అంచనా ప్రక్రియ కార్య సాధకంగా పనిచేస్తుందో లేదో గుర్తించలేము. ఈ పాఠంలో అంచనా ఫలితాలను ఎంత బాగా నివేదించి, విశ్లేషించగలమో చూద్దాం ; వివిధ విద్యార్థుల బలహీనతలు, బలాలు గమనిస్తూ అభ్యసన లోతు పాట్లను ఎలా గుర్తించగలమో చూద్దాం. ఒకసారి అంచనా వేసిన తర్వాత ఇవిఎస్ బోధన, అభ్యసనల్లో భవిష్యత్ ప్రణాళికలను వేసుకొనడానికి టీచర్ ఆ ఫలితాలను ఉపయోగించుకొనవచ్చు.

## 11.1 అభ్యసన లక్ష్యాలు

ఈ పాఠం చదివిన తర్వాత మీరు ఈ క్రింది విషయాలు నేర్చుకుంటారు.

- విద్యార్థులకు, తల్లి దండ్రులకు అభ్యసన అంచనా ఫలితాలు తెలియజెప్పడం.
- విద్యార్థుల అభ్యసనంలో ఉన్న బలాలు, బలహీనతలు గుర్తించగలుగుతారు.
- విద్యార్థులు అభ్యసనంలో ఎక్కడ వెనకబడ్డారో గ్రహించి వారికి సహాయం చెయ్యడం.
- అభ్యసనను మరింతగా దృఢతరం చేసే కార్యకలాపాలు చేపట్టడం.

## 11.2 విద్యార్థుల ప్రగతిని నివేదించడం

అంచనా ప్రక్రియలో నివేదించడం ముఖ్యమైన రెండో అంశం. సమాచారాన్ని సంబంధితులకు, అతడికి/ఆమెకు కూడా చెప్పే పద్ధతి ఇది. ఇలా చేయనిపక్షంలో అంచనాకు విలువ ఉండదు. ఇలా నివేదించడం వలన – బోధన – అభ్యసనలకు సహాయకరంగా ఉండేలా ఫీడ్ బ్యాక్ ను విద్యార్థులకు, తల్లిదండ్రులకు, టీచర్లకు విద్యార్థుల ప్రగతిని తెలపడం జరుగుతుంది; అభ్యసన ప్రక్రియలో నేర్చుకోవలసిన మిగిలిన అంశాలేమిటో తెలుస్తాయి.

దీనిని పలురకాలుగా చేయవచ్చు: రిపోర్టు కార్డుల వలె రిపోర్టులు ముద్రించవచ్చు; డాక్యుమెంటరీ సాక్ష్యాలు, ఎలక్ట్రానిక్ రిపోర్టింగ్, వ్యక్తిగతంగా కలవడం వంటి అనేక విధాలు. ప్రతి ఒకా పద్ధతికీ తన ప్రయోజనాలు, పరిమితులు ఉన్నాయి. పరిస్థితులను, అవసరాన్ని బట్టి వీటిని కలిపి కూడా ఉపయోగించవచ్చు. సమయానికి రిపోర్టు చెయ్యడం ముఖ్యమైన, పేర్కొనదగిన అంశం.

టీచర్ చేసే అంచనా రిపోర్టు విద్యార్థులకు, తల్లి దండ్రులకు ఎంతో విలువైనది. దీనిని టీచర్ గ్రహించాలి. విద్యార్థి ప్రగతి సమీక్షలో సహాయకారిగా ఉండడానికి రిపోర్టింగు చేస్తున్నామనే ప్రధాన లక్ష్యాన్ని
టీచర్ గ్రహించి, ఫలితాల నివేదనలో తరచుగా విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టు అని కూడా అంటారు.

విద్యార్థులు వారి తల్లిదండ్రులు కూడా ప్రగతిని తెలుసుకొనడానికి ఆసక్తిని చూపిస్తారు. అంచనాలలో అభ్యసన కేంద్రీత సానుకూల దృక్పథం వలన రిపోర్టు కార్డులో ప్రగతిలో ముఖ్యాంశాలను ప్రధానంగా చెప్పవచ్చు. నిర్దిష్ట సానుకూల అంచనా పరిశీలనాలను ప్రధానంగా చెప్పడమేకాక లోటుపాట్లు చెప్పడం కూడా నివేదించడమే. అందువల్ల విద్యార్థుల అభ్యసనంలోను, ప్రగతిలోను తల్లి దండ్రులు, టీచర్లు భాగస్వామ్యం వహించడానికి ప్రగతి నివేదన తోడ్పడాలి.

## 11.2.1 కార్య సాధకమైన సమాచారమిచ్చే నివేదన సూత్రాలు

అంచనా రిపోర్టులోని సాధారనాంశాలు విద్యార్థి ప్రగతిని గురించి చాలా కొంచెమే చెబుతాయి. కార్యసాధకమైన, సమాచారమిచ్చే నివేదన ఇలా ఉండాలి.

- పరిగణించదగినదిగా, స్పష్టంగా, న్యాయంగా ఉండాలి.
- విద్యార్థుల బలాలు, బలహీనతలు రెండూ చెప్పాలి.
- విద్యార్థి కేంద్రితంగా ఉండాలి. అంటే విద్యార్థుల భాగస్వామ్యం అభ్యసన కార్యాల సంప్రదింపు సమయం నుంచే ఉండాలి. వారు తమ లక్ష్య సాధనను, ప్రగతిని స్వయంగా గ్రహించగలిగే విధంగా ఉండాలి.
- విద్యార్థుల అభ్యసనానికి సహాయకరంగా ఉండాలి. వారి అభ్యసన ఉన్ముఖీకరణను, నిబద్ధతను పెంపొందించాలి.
- సమయాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలి. రిపోర్టింగు వ్యూహాలను జాగ్రత్తగా రూపొందించుకొని, ఏ సమయంలో చెప్పాలో, ఎంత తరచుగా చెప్పాలో టీచర్లు నిర్ణయించుకోవాలి.
- ప్రతి వారి లక్ష్య సాధన, ప్రగతిని గుర్తించాలి. పిల్లల ఆత్మ గౌరవాన్ని, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. నిజాయితీగా నిర్మాణాత్మకంగా ఫీడ్ బ్యాక్ ఇవ్వాలి.
- విలువలను, వైఖరులను నొక్కి చెప్పండి. జ్ఞానం, అవగాహన, నైపుణ్య ఫలితాల కన్నా ఇవి విశిష్టమైనవి. ఇవిఎస్ అధ్యయనంలో ముఖ్యమైనవి గనుక వీటిని సమర్థంగా నివేదించాలి.
- తల్లి దండ్రులకు కూడా క్రియాశీల జోక్యాన్ని కలిగించండి. రిపోర్టింగు ప్రక్రియల నిరంతర వృద్ధి, సమీక్షలలో తల్లి దండ్రులు పూర్తిగా పాల్గొనేలా టీచర్లు శ్రద్ధ పెట్టాలి.
- అర్థవంతమైన, ఉపయోగకరమైన సమాచారాన్ని, ఫీడ్ బ్యాక్ ను ఇవ్వండి.తద్వారా విద్యార్థుల భవిష్యత్ అభ్యసన వ్యూహం రూపొందుతుంది. ప్రామాణిక అభ్యసన ఫలితాలతో పోల్చి చూస్తూ విద్యార్థి లక్ష్య సాధన ప్రగతిని నివేదించవచ్చు. అంతేగాక

Notes

గతంలోనూ, ప్రస్తుతం ఉన్న వారి అభ్యసన లక్ష్య ఫలితాలను పోల్చి చూసి కూడా ప్రగతిని నివేదించవచ్చు.

Notes

### 11. 2. 2. అంచనా ఫలితాల ఫీడ్ బ్యాక్

దీనిలో ఉండాల్సినవి :

- నిర్దిష్ట సామర్ధ్యాలలో గుణాత్మకంగా గ్రేడ్లలో ఫీడ్ బ్యాక్ ఉండాలి. లేదా నిర్దిష్ట సూచికలుండాలి. వీలయితే ఒక నిర్దిష్ట సామర్ధ్యాన్ని పలు చిన్న అంశాలుగా విభజించి సామర్ధ్య కొలతలుండేలా చూడాలి.
- విద్యార్థికి మరింత ప్రగతిలో సహాయం చేసేలా ఉండాలి. విద్యార్థి ఎలా నేర్చుకుంటున్నాడో తెలిపే వివరణ గుణాత్మక ఫీడ్ బ్యాక్. 'గుడ్' లేదా 'వెరీగుడ్' లేదా 'సహాయం అవసరం' అనేది గుణాత్మక రిమార్క్. అయినా విద్యార్థి సామర్ధ్యం ఏ స్థాయిలో ఉందో నిర్దిష్టంగా చెప్పలేదు. దీనికి బదులుగా "చర్చ" అని ఉన్నా, మొదటి సెమిస్టర్ లో గుడ్ అనే రిమార్కు, రెండో సెమిస్టర్ లో వెరీ గుడ్ అని ఉన్నాయ, టీచర్ తన రిమార్కులో ఈ విధంగా రాసినా: " చర్చల్లో సుధా తన అనుకూల, ప్రతికూల అభిప్రాయాలను ఎవరినీ నొప్పించకుండా స్వేచ్ఛగా చక్కగా చెప్పింది" అని ఉన్నా రిపోర్టు కార్డులో చెప్పే అంశానికి విలువ మరింతగా పెరుగుతుంది. సుధా కన్నా నిర్దిష్టమైన, గుర్తించదగిన ప్రగతిని రిపోర్టు మనకు చెబుతుంది. గుణాత్మక రిమార్కు గుడ్, వెరీ గుడ్ అని ఉండడం సాధారణమే అయినా టీచర్ వ్యక్తిగతంగా సుధా ప్రగతిని గురించి చేసిన సమీక్ష వల్ల రిమార్కుకు గుణాత్మకత పెరిగింది.

### 11. 2. 3 నమూనా రిపోర్టు కార్డులు

ఎన్ సి ఇ ఆర్ టి ప్రచురించిన 'I – V తరగతుల ( పర్యావరణ అధ్యయనం ) అంచనా మూల గ్రంధం' నుంచి సిసి ఇ అంచనా రిపోర్టును ఉదాహరణగా ఇచ్చాము. క్రింది ఉదాహరణను చూడండి.

Notes

| పర్యావరణ అధ్యయనాలు | సహాయం అవసరం | కొంచెం కష్ట పడితే చేయగలరు | చేయగలరు |
|---|---|---|---|
| శరీరంలోని వివిధ అవయవాలు చేసే పనిని అర్థం చేసుకుంటారు. | | | |
| వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్య పరిరక్షణాల మధ్య సంబంధాన్ని గుర్తిస్తారు. | | | |
| మనుషులు ఇంటిలో నివసించవలసిన అవసరాన్ని గుర్తిస్తారు. | | | |
| వాతావరణ పరిస్థితులను బట్టి వివిధ రకాల ఇళ్లను గుర్తిస్తారు. | | | |
| వివిధ ఆహార పదార్థాలను వర్గీకరించి వాటి పోషక విలువలను చెబుతారు. | | | |
| ఆహారోత్పత్తి చేసే వారిని గుర్తిస్తారు. ఉదా: రైతులు, చేపలు పట్టేవారు. | | | |
| భారతదేశ పటంలో వివిధ రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు ఎక్కడున్నాయో చెబుతారు. | | | |
| వివిధ ప్రాంతాల ప్రజల ఆహారపుటలవాట్లు, వాతా- వరణంలో వాటికి గల సంబంధం తెలుసుకుంటారు. | | | |

పై పట్టిక ఇవిఎస్ అంశాల జాబితాను ఇస్తుంది కాని, విద్యార్థి నిర్దిష్ట సామర్థ్యాలను చెప్పదు. అంతే కాక టీచర్ వ్యాఖ్యలు కూడా సాధారణంగా ఉన్నాయి. నిర్ధిష్టంగా లేవు. ఉదా: వాతావరణ పరిస్థితులను బట్టి వివిధ రకాల ఇళ్లను గుర్తిస్తారు.

ఒక పాఠశాలలో విద్యార్థి సామర్థ్యాలను నిర్ధిష్టంగా సూచించే విధంగా రిపోర్టు కార్డు ఉంది. రిమార్కులు గుడ్ లేదా వెరీ గుడ్ అని ఉన్నాయి. రిమార్కులు సాధారణంగానే ఉన్నా, టీచర్ నిర్దిష్ట వ్యాఖ్యలు కూడా చేశారు. చూడండి:

| వ.సం. | ఇవిఎస్ / విజ్ఞాన శాస్త్రం | సెమిస్టర్ – I | సెమిస్టర్ – II |
|---|---|---|---|
| 1. | పరిశీలన నైపుణ్యాలు | జి (గుడ్) | జి |
| 2. | అవగాహన | జి | విజి (వెరీ గుడ్) |
| 3. | నిజజీవిత పరిస్థితులకు అనువర్తన | విజి | విజి |
| 4. | లౌకిక జ్ఞానం | విజి | విజి |
| 5. | గుర్తుంచుకోనడం/ గుర్తుచేసుకొనడం | విజి | విజి |
| 6. | ఒకదానితో మరొకడానికి గల సంబంధాన్ని గుర్తించే సామర్థ్యం | విజి | విజి |
| 7. | విశ్లేషణ సామర్థ్యం | విజి | విజి |
| 8. | తరగతిలో చర్చ | విజి | విజి |
| 9. | సేకరణ నైపుణ్యాలు | విజి | విజి |
| 10. | ప్రాజెక్టు పని | విజి | విజి |
| 11. | సామూహిక కార్యకలాపం | విజి | విజి |
| 12 | పాల్గొనడం | విజి | విజి |
| 13. | ప్రయత్నం | విజి | విజి |

| | | | |
|---|---|---|---|
| 14. | సమర్పణ i) మౌఖిక<br>ii) లిఖిత<br>iii) బొమ్మలతో | విజి<br>విజి<br>విజి | విజి<br>విజి<br>విజి |
| 15. | ఉత్సుకత | జి | విజి |
| | పరీక్ష గ్రేడ్లు | ఎ + | ఎ + |

గుడ్ కాని, వెరీ గుడ్ కాని మనకేం చెబుతాయి? పై విధంగా చేసిన రిపోర్టు వల్ల విద్యార్ధికి గాని, టీచర్ కి గాని ప్రయోజనం ఉందని భావిస్తున్నారా. బాగుందని చెప్పడానికి టీచరు నిర్దిష్ట రిమార్కులు రాయాలి. గుడ్, వెరీ గుడ్ అని కాదు. విద్యార్ధికి నిరంతర అంచనా అవసరం ముఖ్యమని గుర్తించాలి. అందువల్ల నెలల తరబడి విద్యార్ధిని గమనిస్తూ, పూర్వం చేసిన అంచనా రిమార్కులతో పోల్చి చూసి అంచనా వెయ్యాలి. దీని వల్ల ప్రతి విద్యార్ధిలో నిజంగా జరుగుతున్న ప్రగతి తెలుస్తుంది.

### 11. 2. 4 ప్రగతిని నివేదించడానికి పోర్ట్ ఫోలియోలు

కొన్ని పాఠశాలలు విద్యార్ధి ప్రగతిని నివేదించడానికి పోర్ట్ ఫోలియోలు ఉపయోగిస్తాయి. ఒక ఏడాదిలో విద్యార్ధి చేసిన పని అంతా పోర్ట్ ఫోలియోలో ఉంటుంది. విద్యార్ధి చేసిన పనిని సేకరించి టీచర్ విడిగా ఫైలులో పెడతారు. ఇలా ప్రతి విద్యార్ధికి ఫైలు ఉంటుంది. పాఠశాల ఏడాది అంతా పోర్ట్ ఫోలియోలో సమాచారం చేరుతూనే ఉంటుంది. ఈ విధంగా:

- కుటుంబ సభ్యుల డ్రాయింగులు, స్కెచ్ లు
- వివిధ రకాల ఆకులు, వస్త్రాలు, పువ్వులు.
- వర్క్ షీట్లు, తరగతి పనిలో సమాధాన పత్రాలు, ఒక ఫాక్టరీని సందర్శించి రాసిన రిపోర్టు.
- స్నేహితుల గురించి రాసిన అభిప్రాయాలు.
- పాఠశాల అతిధుల కోసం తయారు చేసిన గ్రేడింగ్ కార్డులు.



Notes

- స్నేహితులు ఇచ్చిన కార్డులు.
- ఒరిగామి, మట్టితో చేసిన పని.

పోర్ట్ ఫోలియోల్లో టీచర్ క్రింది విషయాలపై శ్రద్ధ పెట్టాలి:

- విద్యార్థి చేసిన ఉత్తమమైన పనే కాకుండా, అన్నీ పనులు చేర్చాలి.
- అంచనా రికార్డు, పరీక్షల మార్కులే కాకుండా విద్యార్థి చేసిన పని అంతా ఉండాలి.
- జాగ్రత్తగా దాచి, అవసరమైనపుడు తల్లి దండ్రులకు చక్కగా ఇవ్వాలి.

రిపోర్టు చేసేటపుడు . . . . . . . . .

- వివిధ సామర్థ్యాలను చేర్చాలి. అప్పుడే భిన్న సామర్థ్యాలను గురించి చెప్పవచ్చు.
- ప్రతి సూచికి ప్రత్యేక గ్రేడ్ ఉంటుంది. వివిధ సూచిల విషయంలో విద్యార్థికి భిన్న సామర్థ్య స్థాయిలుండవచ్చు.
- ఇవిఎస్ లో విద్యార్థి ప్రగతిని గురించి తల్లిదండ్రులకు సంపూర్ణతా దృక్పథంతో రిపోర్టు చెయ్యడం ముఖ్యం.
- ఇవిఎస్ అభ్యసన లక్ష్యాలు నేర్చుకోవడంలో విద్యార్థి ప్రగతిని తల్లిదండ్రులకు టీచర్ స్పష్టంగా చెప్పాలి. ఇది టీచర్ భాద్యత.
- విశ్లేషించిన అభ్యసన లోతుపాట్ల విషయంలో విద్యార్థి ప్రగతిలో తల్లిదండ్రులు కూడ పాలు పంచుకోవాలని వారికి మార్గదర్శకత్వం ఇవ్వాలి.

**<u>మీ ప్రగతిని సమీక్షించుకోండి – I</u>**

**1.** విద్యార్థి అభ్యసనాన్ని గురించి నివేదించడం ఎందుకు అవసరం ?

- - - - - - - - - - - - - - - - - - - - -

**2.** నివేదించడానికి సంబంధించిన మూడు ప్రధాన సూత్రాలేవి?

- - - - - - - - - - - - - - - - - - - - -

**3.** 'పోర్ట్ ఫోలియో' అంతే ఏమిటి? ప్రగతిని నివేదించడంలో ఇదెలా తోడ్పడుతుంది?

- - - - - - - - - - - - - - - - - - - - -

Notes

## 11.3. అభ్యసన లోటుపాట్ల విశ్లేషణ: పరిశోధనాత్మకంగా పరీక్షించడం.

ఒక పాఠాన్ని గాని, విషయాన్ని గాని చెప్పడం పూర్తి కాగానే వారికి ఎంతగా అర్థమైందో అంచనా వేయడానికి సాధారణంగా పరీక్ష పెడతారు. అంచనా తర్వాత కొందరు బాగా నేర్చుకున్నారని, మరికొందరు అభ్యసన ఫలితాలను పూర్తిగా అందుకోలేదని మీరు తెలుసుకుంటారు. ఇప్పుడు దీనికి కారణాలు తెలుసు కోవడానికి మీరు ప్రయత్నిస్తారు. ఏ విషయం లేదా భావన కష్టంగా ఉందో తెలుసుకొనడం, అభ్యసనంలోని ఈ విషయాలను విశ్లేషించడానికి పరిశోధనాత్మక పరీక్షల విధానాన్ని అవలంభిస్తారు. పరిశోధనాత్మకంగా పరీక్షించడం వలన అభ్యసన నాణ్యతా పెరుగుతుంది. బోధనలో సమర్థత బాధ్యతాయుతత్వం వస్తాయి.

### 11. 3. 1. పరిశోధనాత్మకంగా ప్రయోగించవలసిన అవసరం, ప్రయోజనం.

పరిశోధనాత్మకంగా పరీక్షించడం వ్యక్తిగతంగా చేసే పని, ప్రతి విద్యార్థి భిన్నమైనవాదని ఇది తెలుపు తుంది. వ్యక్తుల సామర్థ్య విశ్లేషణకు ఈ పరీక్షలు నిర్వహిస్తారు. ఇవి వ్యక్తుల అభ్యసన ఇబ్బందికి కారణాలను గురించి సమాచారమిస్తాయి. పరిశోధన ప్రధానమైన పని ఏమితంతే విద్యార్థి అభ్యసనంలో ఏ విధంగా కష్టపడుతున్నాడో నిర్ణయించి, ఆ ఇబ్బందిని తొలగించి గరిష్ఠంగా విద్యార్థి అభ్యసనానికి తోడ్పడడం. పరిశోధనాత్మక పరీక్ష నిరంతరం జరుగుతూ ఉండాలి. ఎందుకంతే విద్యార్థి నేర్చుకునే వివిధ నైపుణ్యాలు ప్రతీదీ క్రమంగా అభివృద్ధి చెందుతూ ఉండాలి. విద్యా సంవత్సరంలో ఒకసారి కనా ఎక్కువ సార్లు టీచర్ ఈ పరీక్షలు నిర్వహిస్తే ఉపయోగకరంగా ఉంటుంది. ఏడాది మొదట్లో ప్రణాళికకు ఇది బోధన మార్గదర్శిగా ఉంటుంది. ఏడాది మధ్యలో విద్యార్థి ఎంత వరకు నేర్చుకోగలిగాడో, ఇంకా ఈ అభ్యసనాలను ఎంతగా బలోపేతంచేయాలో నిర్ణయించవచ్చు. ఏడాది చివర్లో ఏడాది అంతా విద్యార్థి ఏం నేర్చుకున్నాడో అంచనా వేయడానికి, తర్వాతి గ్రేడ్

స్థాయి భావనలకు మార్గదర్శిగా ఉంటాయి. ఒకవేళ ఎక్కువ మంది విద్యార్థుల్లో గనుక అభ్యసన లోపాలు గమనిస్తే, టీచర్ తన బోధన ప్రక్రియలో ఏదైనా తప్పుందేమోనని ఆలోచించాలి. విద్యార్థుల అభ్యసన ఇబ్బందులు, అభ్యసన ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించడం అవసరం.

## 11. 3. 2. పరిశోధనాత్మక పరీక్షలను రూపొందించడం.

కార్య సిద్ధి పరీక్షల కన్నా ఇది భిన్నమైనది. కార్య సిద్ధి పరీక్షలో ప్రశ్నలు విషయం విస్తృతంగా ఉంటుంది గనుక ప్రతి అభ్యసనా అంశానికి సంబంధించి ఉండవు. పరిశోధనాత్మక పరీక్షలో ప్రతి అభ్యసన అంశానికి ఎన్నో సంబంధిత విషయాలుంటాయి కనుక వాటికి ఉప పరీక్షలు ఉంటాయి.

విషయాన్ని చిన్న విషయాల నుంచి విస్తారంగా ప్రశ్నించడం ఈ పరీక్షలో ఉంటుంది. కార్య సిద్ధి పరీక్షలోలా ప్రశ్నించరు. అందువల్ల పరిశోధనాత్మక పరీక్షలో విషయాన్ని చాలా జాగ్రత్తగా విశ్లేషించి విద్యార్థులు చేసే సాధారణ తప్పులను భాగా వివరంగా పరిశీలించడం ఉంటుంది.

## మీ ప్రగతిని సమీక్షించుకొనండి – 2

**1.** విద్యార్థుల సామర్థ్యాన్ని . . . . . . . . . తరగతి పరీక్ష ఉద్దేశం.

**2.** నిర్ధారణాత్మక పరీక్ష ఉద్దేశం . . . . . . . . . అభ్యసన కష్టాలు అధ్యయనం చేయడం.

**3.** అంచనా మరియు పరిశోధనాత్మక పరీక్షలలో తేడాలను చెప్పండి.

Notes

## 11.4. బోధనా – అభ్యసన ప్రక్రియను సమీక్షించి విశ్లేషించడం.

అంచనా వల్ల విద్యార్థుల అభ్యసన ప్రగతి తెలుస్తుందని మనం అర్థం చేసుకున్నాం.విద్యార్థుల అవగాహన, టీచర్ బోధనలో ఉన్న లోటుపాట్లను గుర్తించడానికి ఇది తోడ్పడుతుంది. ప్రతి విద్యార్థికి వెంటనే మార్గదర్శకత్వం ఇచ్చి అపోహలు, తప్పులు సరిదిద్దవలసిన అవసరం ఉంటుంది. దీనివల్ల అభ్యసనం సజావుగా సాగుతుంది. అంచనా ఫలితాలను విశ్లేషించి, బోధన – అభ్యసన ప్రక్రియ మెరుగుపరిచే విధంగా సరిదిద్దే చర్యలు చేపట్టాలి.

సరిదిద్దే బోధన – అభ్యసన ప్రక్రియ అంటే అభ్యసనంలో తలెత్తే అవరోధాలు తొలగించడం, బోధన – అభ్యసన దృక్పథాలను పిల్లల అభ్యసన అభిరుచులు, శైలికి అనుగుణంగా మళ్ళీ రూపొందించుకోవడం. అభ్యసన అనుగుణంగా మళ్ళీ అధిగమించే ప్రయత్నమిది.

అదనపు సహాయం కావలసిన పిల్లల విషయంలో టీచర్లు తమ బోధన – అభ్యసన దృక్పథాలను సమీక్షించు కొనవలసిన అవసరం ఉంది. ఈ అవసరం ప్రతి వారికి మారోటూ ఉండవచ్చు. కొంతమందికి ఒక నిర్దిష్ట భావన అర్థం కాదు. కొందరు పిల్లలు ఒక టీచర్ ను ఇష్టపడరు. దానితో ఆ టీచర్ బోధించే విషయం పట్ల ఆసక్తి కలగదు. కొంత మంది పిల్లలకు నిర్దిష్టమైన అభ్యసన ఇబ్బందులుంటాయి. కొందరికి గ్రహణ శక్తి తక్కువగా ఉంటుంది. ప్రతి వారి విషయంలోను కచ్చితమైన కారణాన్ని తెలుసుకొనడం ద్వారా బోధన – అభ్యసన ప్రక్రియలో ఎటువంటి మార్పులు, మెరుగుదల ఉండాలో టీచర్ నిర్ణయించుకునే అవకాశం కలుగుతుంది. విద్యార్థికి సహాయం చేయడానికి ఎవరైనా సంబంధిత నిపుణుడు / తల్లిదండ్రులు / మానసిక శాస్త్రవేత్త / ప్రత్యేక విద్యా నిపుణుడి సహాయం కూడా టీచర్ కు అవసరం కావచ్చు.

సరిదిద్దే బోధన – అభ్యసన ప్రక్రియ విద్యార్థి నిర్ధిష్ట బలాలు, అవసరాలు విశ్లేషించడంతో మొదలై, బోధన సామగ్రి, ప్రక్రియలో అభ్యసనానికి ఎలా సహాయం చేస్తున్నాయో సమీక్షించాలి.విద్యార్థులకు తమ బలాలు, పరిమితులు తెలిసేలా చేయాలి. తమ బలహీనతలు, పరిమితులు తెలిసేలా చేయాలి. తమ బలహీనతలు వదిలించుకునే విధంగా వారిని వారి వారి వ్యక్తిగత అవసరాలను బట్టి ఉమ్మఖీకరిస్తే శక్తిమంతమైన, సానుకూలమైన పునరుత్తేజ చక్రం ఏర్పడుతుంది. విద్యార్థి నేర్చుకోవాలనే ఆసక్తి లేకపోతే, అతని వైఖరిని భిన్నమైన కార్యకలాపాల ద్వారా మార్చుతూ విద్యార్థి అభ్యసనమంటే ఆసక్తి చూపేలా చేయాలి. సరిదిద్దే బోధన – అభ్యసనలో టీచర్లకు తగిన వైఖరి నైపుణ్యాలు ఉండాలి. అయితే తాత్కాలిక గుర్తింపు ఆధారంగా సరిదిద్దే ప్రయత్నాలు జరుగుతాయి. కనుక, సరిదిద్దే వ్యూహాన్ని, కార్యక్రమాన్ని సవరించు కొనడానికి టీచర్ సంసిద్ధంగా ఉండాలి. ఒకవేళ ముందు ఎంపిక చేసుకున్నా దృక్పథం, సామగ్రి పనిచేయని పక్షంలో సవరణ అత్యవసరమని భావించాలి.

**టీచర్ గనుక కింది విధంగా బోధిస్తే చాలామంది పిల్లలు బాగా నేర్చుకుంటారు.**

i . పాఠాలు చిన్నవిగా ఉండాలి.

ii . చూడడం, వినడం, భావించడం వంటి కార్యక్రమాలుండాలి.

iii . ఎక్కువ వివరించేది, బొమ్మలు, దృశ్య శ్రవణోపకరణాలు.

iv. క్లిష్టమైన పనికి ఎక్కువ సమయం ఇవ్వడం.

v. అభ్యసన అనుభవాలను వ్యక్తిగతం చేయడం.

vi . నాటకాలు, ప్రదర్శన కళల్లో వలె ఉద్వేగపరమైన జోక్యం ఉన్న కార్యకలాపాలు.

vii . వైవిధ్య భరితమైన ప్రేరణ, సామగ్రి.

ప్రత్యామ్నాయ బోధన – అభ్యసన కార్య కలాపాలు అభ్యసన ఇబ్బందులున్న కొన్ని కేసులలో కారణాలు చాలా చిన్నవిగా ఉంటాయి. ఒక విద్యార్థి బోధన – అభ్యసన ప్రక్రియ

జరుగుతున్నపుడు అశ్రద్ధగా ఉండవచ్చు. అలవాటు లేకపోవడం, అజ్ఞానం, బడికి సరిగ్గా రాకపోవడం వల్ల తప్పులు చేయవచ్చు.

**విద్యార్థికి ఆసక్తిలో ఇబ్బంది ఉంటే కింద ఇచ్చిన ప్రత్యామ్నాయ కార్యకలాపాలు ప్రయత్నించవచ్చు:**

- వారి జీవితాలకు సంబంధించిన కథలు చెప్పడం.
- గత అనుభవాలకు సంబంధించిన అంశాలను బోధిస్తూ సంబంధాన్ని, ప్రయోజనాన్ని వివరించడం.
- ఒక అనుభవం కలిగించడం, క్షేత్ర పర్యటన తర్వాత పాఠాన్ని బోధించడం.
- విద్యార్థి అభ్యసనం మొదలుపెట్టడానికి ఇబ్బంది పడుతున్నట్లయితే, ఇలా ప్రయత్నించాలి.
- పనికి సంబంధించి చిట్కా చెప్పాలి.
- క్లిష్టమైన అభ్యసన భావనలను చిన్న అంశాలుగా చేసి వివరించడం.
- ఆరంభంలో చిన్న భావనలను చిన్న అంశాలుగా చేసి వివరించడం.
- ఆరంభంలో చిన్న భావనలు / పనులతో మొదలుపెట్టడం.
- ప్రతీ పనికి కాల సూచనలు ఇవ్వడం.
- తరచుగా పని మొదలుపెట్టిన కొద్ది నిముషాల్లోనే ప్రగతిని తనిఖీ చేయడం.
- స్పష్టమైన సూచనలు ఇవ్వడం.
- తోటి పిల్లల సహాయంతో విద్యార్థి పని ఆరంభించేలా చేయడం.

**ఒక వేళ సమూహంతో కలిసి పని చేయడానికి విద్యార్థికి ఇబ్బందిగా ఉంటే, అప్పుడు**

- తగిన స్థాయిలో ఒక పని అప్పగించండి.
- ఆశించిన అభ్యసన ఫలితానికి సంబంధించిన కష్టాన్ని కొంచెం తగ్గించండి.

- చిన్న పనులతో మొదలు పెట్టి, కావలసిన పనిని క్రమంగా పెంచండి ;
- ఒక పనిలో కూడా రాక రకాల పనులు చేసేలా చూడండి. (ఉదా: చార్టులు, పటాలు, జెండాలు తయారుచేయడం, బొమ్మలు గీయడం మొదలైనవి).

Notes

## 11. 5. ఇవిఎస్ అభ్యసనాన్ని మెరుగుపరచడానికి సవరణాత్మక కార్యకలాపాలు.

విద్యార్థులకు గుణాత్మక అభ్యసనాన్ని పెంపొందించడం టీచరుగా మీరు నిర్వహించవలసిన ప్రధాన పాత్ర. మీరు మార్గదర్శిగా వ్యవహరించినప్పుడే ఇది సాధ్యం. అప్పుడే విద్యార్థులు చురుగ్గా అభ్యసన ప్రక్రియలో పాల్గొంటారు. బోధన - అభ్యసన ప్రక్రియలో, విద్యార్థి తప్పులెక్కడ చేస్తున్నాడో ఆ విషయాలను గమనించాలి. బోధ్న – అభ్యసన ప్రక్రియలో ఇది కీలక దశ – ఎందుకంతే బోధన సామగ్రిని తయారుచేయడం, విశ్లేషించడం వంటి వాటి ద్వారా ఆశించిన గుణాత్మక అభ్యసనాన్ని సాధించగలరు. ఉదా: ఆహారం అనే విషయాన్ని అంచనా వేస్తూ, చాలా మంది పిల్లలు తల్లి, ఇతర ఆడవారు ఆహారం వండుతారని చెప్పడంతో వారికి ఒక దురభిప్రాయం ఉందని టీచర్ గమనించారు. అప్పుడు టీచర్ ఒక హోటల్ లో మగ వంట మనిషి వంట బాగా చేస్తారని చెప్పారు. ఇక్కడ ఈ విషయం సవరణాత్మక ప్రయోజనాన్ని నెరవేరుస్తుంది. అవగాహన లో లోపం ఉందని టీచర్ గ్రహించగానే ఆమె వెంటనే సవరణ/సరిదిద్దే చర్యలు చేపట్టాలి. లేకపోతే జెండర్ స్టీరియోటైప్ విషయంలో విద్యార్థి సహృదయతను కోల్పోతాడు.

సవరణాత్మక బోధనకు వివిధ కార్యకలాపాలు నిర్వహించవచ్చు. ఒక ఉదాహరణను గమనించండి.

సలీం అనే ఇవిఎస్ టీచర్ V తరగతి పిల్లలకు రక్తహీనత (అనీమియా) అనే భావన అర్థం కాలేదని బోధపడింది. ఈ విషయాన్ని ఆయన ‘ఎట్రీట్ ఫర్ మస్కిటో” అనే అధ్యాయం వివరిస్తున్నపుడు గమనించారు. ఇది ఇవిఎస్ పుస్తకం ‘లుకింగ్ అదేండ్’ లో ఉంది.

Notes

ఈ అభ్యసన లోపాన్ని గుర్తించగానే అనీమియా గురించి పిల్లల అవగాహనను సరిదిద్దాడానికి కింది కార్యకలాపాలకు ప్రణాళిక రచించారు.

- నిపుణుడి చేత ఉపన్యాసం ఇప్పించారు. ఆ వైద్యుడు మన ర్క్తంలో ఇనుము ప్రాముఖ్యం వివరించారు. ఇనుము సమృద్ధిగా ఉండే కూరగాయలు, పండ్లు గురించి ఆయన విద్యార్థులకు చెప్పారు. ఒక రక్తరిపోర్టు శాంపుల్ ను కూడా ఆయన వారికి చూపించారు. రక్తంలో హిమోగ్లోబిన్ శాతాన్ని ఎలా లెక్కిస్తారో వివరించారు.
- తర్వాత సలీం దోమల గురించి ఒక చిత్రం కూడా చూపించారు. ఈ విషయంలో విద్యార్థుల జ్ఞానాన్ని మరింత పెంచడానికి.

అదే విధంగా ఈ భావనను మరిచిపోకుండా పునశ్చరణ చేసుకునే విధంగా సలీమ్ పలు రకాల సామగ్రిని రూపొందించారు. అందరికీ విషయం అర్థమయ్యే విధంగా తగినంత అభ్యాసాన్ని వారికి కల్పించారు.

**సవరణాత్మక బోధన – అభ్యసన ప్రక్రియను మరొకసారి పునశ్చరణ చేసుకుందాం.**

- ఇది బోధన – అభ్యసన ప్రక్రియలో సమగ్రమైన, అత్యవసరమైన భాగం, నిర్దిష్ట లేదా పరిశోధనాత్మక అంచనాల వల్ల అభ్యసనలో నిర్దిష్ట లోపాలను అర్థం చేసుకునే వీలుంటుంది.
- విద్యార్థి అవసరాలకు లేదా నిర్దిష్ట సమస్యలకు తగిన విధంగా ఇది ఉండాలి.
- అంచనాను తక్షణమే సవరించాలి.
- అంతకుముందు ఉపయోగించిన బోధన – అభ్యసన పద్ధతులు కాకుండా భిన్నమైనవి ఉపయోగించాలి.
- విద్యార్థికి సహాయకారిగా ఉంది, అభ్యసనం పై దృష్టి కేంద్రీకరించాలి.

- వీలైనప్పుడల్లా మిగిలిన విద్యార్థులతో కలిసి విద్యార్థి నేర్చుకునేలా ఈ సవరణాత్మక చర్య ఉండాలి. సవరణాత్మక బోధన – అభ్యసనను తరగతి నుంచి విడిగా చేయకూడదు.
- అంచనా ఫలితాలను గురించి విద్యార్థి తల్లిదండ్రులకు చెప్పాలి. అవసరమైతే వారిని కూడా సవరణాత్మక బోధన – అభ్యసన ప్రక్రియలో భాగస్వాములను చెయ్యాలి.



Notes

## 11. 6. సారాంశం

ఈ పాఠంలో విద్యార్థులు మేధోపరమైన, సామాజిక, వ్యక్తిగత అభివృద్ధికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని క్రమబద్ధంగా, కచ్చితంగా అంచనా వెయ్యాల్సిన బాధ్యత టీచర్లకు ఉందని తెలుసుకున్నారు. అంచనా ప్రక్రియ ద్వారా విద్యార్థి సాధించిన సఫలత, ప్రగతికి సంబంధించిన సమాచారాన్ని ఇవ్వడమే రిపోర్టింగు. అభ్యసన నివేదన, దాని ప్రాముఖ్యం, విద్యార్థులకు తల్లిదండ్రులకు రిపోర్టు చేసేటపుడు గుర్తుంచుకోవలసిన అంశాల గురించి తెలుసుకున్నారు.

గుణాత్మక బోధన – అభ్యసన ప్రక్రియలో పరిశోధనాత్మకంగా పరీక్షించడం అత్యంత ముఖ్యమైన భాగాల్లో ఒకటి. ఇది అభ్యసన లోపాల సవివరమైన అధ్యయనాన్ని సూచిస్తుంది. ఇబ్బంది ఎక్కడుందో గమనించి, అభ్యసనంలో సమస్యలను తొలగించడానికి టీచరుగా మీరు ఏదో ఒక వ్యూహాన్ని రూపొందించాలి. తద్వారా విద్యార్థి ఇబ్బందులను తొలగించాలి. దీనినే సవరణాత్మక బోధన – అభ్యసన ప్రక్రియ అంటారు. పరిశోధనాత్మకంగా పరీక్షించడం వలన కౌంటర్ యాక్టివ్ బోధనకు దారి తీసి, ప్రత్యామ్నాయ కార్య కలాపాలు రూపొందించి అభ్యసనాన్ని మెరుగుపరచడం జరుగుతుంది. ఇవిఎస్ అభ్యసనంలో సవరణాత్మక బోధన – అభ్యసన కార్యకలాపాలను ఎలా అమలు చేయాలో చెప్పడానికి ఒక ఉదాహరణను కూడా చూశాం.

Notes

## 11. 7. మీ ప్రగతిని సమీక్షించుకొనడానికి నమూనా సమాధానాలు.

**సమాధానం 1.** (ఎ) విద్యార్థులకు, తల్లిదండ్రులకు, టీచర్లకు ఫీడ్ బ్యాక్ అందించడం.

(బి) మరింత అభివృద్ధికి బలాలు, బలహీనతలు సూచించడం.

**సమాధానం 2.** ప్రాధాన్యాన్ని సూచిస్తూ ఏవైనా మూడింటిని చెప్పండి.

**సమాధానం 3.** విద్యార్థులు సేకరించిన వాటిని ఏళ్ల తరబడి వారు చేసిన పనిని వివిధ ఫైళ్లలో ఉంచి పోర్ట్ ఫోలియోలో చేర్చాలి. ప్రాధమిక తరగతులలో అయితే ఒక కంటైనర్లో ఉంచాలి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 2**

**సమాధానం 1.** రికార్డు చేయడం, రిపోర్టు చెయ్యడం.

**సమాధానం 2.** వ్యక్తి పని తీరు.

**సమాధానం 3.** అంచనా – విద్యార్థి జ్ఞానాన్ని, వైఖరిని, నైపుణ్యాన్ని, నమ్మకాన్ని అంచనా వెయ్యడం.

పరిశోధనాత్మకంగా పరీక్షించడం – ప్రతి ఒక్క విద్యార్థి అభ్యసన ఇబ్బందులను వివరంగా తెలుసుకొనడం, ప్రతి విద్యార్థి ఎవరికి వారే భిన్నమని గ్రహించడం.

## 11. 8. చదివిన గ్రంధాలు – ఉపయుక్త గ్రంధాలు

ఇవి English వ్యాసం నుంచి type చెయ్యాలి.

## 11. 9. పాఠం చివరి అభ్యాసాలు

**1.** సవరణాత్మక బోధన అర్థాన్ని వివరించాలి. ఒక ఇవిఎస్ ఇతి వృత్తం తీసుకుని బోధనతో విద్యార్థికి వివరించండి.

Notes

**2.** V తరగతిలో ఒక విద్యార్థికి విస్తృత కుటుంబం భావన సరిగా అవగాహన కాలేదని టీచర్ గమనించారు.

సన్నిహితమైన ఇరుగు – పొరుగు, ఇంట్లోని జంతువులు కూడా కుటుంబ సభ్యులే. విద్యార్థి భావనలో కుటుంబమంటే తల్లిదండ్రులే. అంతేగాక విద్యార్థి న్యూక్లియర్ కుటుంబంలో ఉంటాడని, సమూహ కార్యకలాపాల్లో సరిగ్గా కలవడని టీచర్ గమనించారు. ఎటువంటి సవరణాత్మక బోధన – అభ్యసన ప్రక్రియలను మీరు సూచిస్తారు?